# పెద్ద అవినీతి పరుడు కేసీఆర్

**సీఎల్పీ నేత భట్టి విక్రమార్క**

**లక్ష్మీపురం, మేడిపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం**



**ముదిగొండ, నవంబర్ 4(మనం న్యూస్):** దేశంలో పెద్ద అవినీతిపరుడుగా సిఎం కేసీఆర్ ఎదిగాడని సిఎల్పి నేత మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. కాళేశ్వరం నిర్మాణం ఆశాస్త్రీయంగా జరుగుతుందని అసెంబ్లీలో ఆనాడే చెప్పానన్నారు. అద్భుతంగా కాళేశ్వరం కట్టామని బిఆర్ఎస్ గొప్పలు చెప్పుకుంటే పట్టుమని పది రోజులు కాకముందే కుంగిపోయిందని విమర్శించారు. శనివారం ఆయన ముదిగొండ మండలంలో ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మీపురం, మేడేపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెహ్రూ ప్రభుత్వ హయాంలో నిర్మాణం చేసిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఇప్పటికీ పటిష్టంగా ఉందన్నారు. ఎన్నో వరదలకు తట్టుకుందని, కాళేశ్వరం ఎలాంటి వరదలూరాకుండానే కుంగడం బిఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి, డొల్లతనాన్ని బయటపెట్టిందని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం పేరిట లక్ష కోట్ల రూపాయలను గోదావరిలో పోసి అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. ప్రజల సంపదను లూటీ చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో ముంచి వదిలించుకోవడమే ఇప్పుడు మనం చేయాల్సిన పని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని వదిలించి ప్రజల ప్రభుత్వం తీసుకురావాలని ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు తాను చేసిన పాదయాత్రలో ప్రతి ఒక్కరూ ఇదే కోరుకున్నారని తెలిపారు. కల్లు తాగిన కోతుల్లాగా లాగా రాష్ట్రం మీద పడిన కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు ఈ ఎన్నికల్లో ఓట్లు పొందడానికి ప్రజలను మభ్యపెట్టడానికి గోబల్స్ ప్రచారం చేస్తున్నారని, వారి మాటలు నమ్మొద్దని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో దొరల 2లో..

మనం
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం - మహబూబాబాద్
ఆదివారం। 05 । నవంబర్ । 2023 । పేజీలు : 9

# నేడు కేసీఆర్ రాక



**– కొత్తగూడెం, ఖమ్మంలో ప్రజా ఆశీర్వాద సభలు**
**– భారీగా తరలిరానున్న జనం**
**– ఇప్పటికే పాలేరు, ఇల్లందు, సత్తుపల్లి సభలు విజయవంతం**
**– 13 నుండి మలి విడత సభలు**
**– 13న దమ్మపేట, బూర్గంపాడులో సభ**
**– 21న వైరా, మధిరలో కేసీఆర్ సభ**

**ఖమ్మం, నవంబర్ 4(మనం బ్యూరో):** నేడు జిల్లాకు కేసీఆర్ రానున్నారు. కొత్తగూడెం, ఖమ్మం జిల్లా కేంద్రాల్లో నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభల్లో ఆయన ప్రసంగించనున్నారు. ఈ మేరకు బిఆర్ఎస్ శ్రేణులు ఏర్పాట్లు చేశాయి. భారీగా జనం తరలిరానున్నారనే చర్చ జరుగుతోంది. ఇప్పటికే కేసీఆర్ నిర్వహించిన పాలేరు, సత్తుపల్లి, ఇల్లందు సభలు విజయవంతమయ్యాయి. ప్రజల నుండి విశేష స్పందన లభించింది. సభలో కేసీఆర్ అడిగే ప్రశ్నలకు ప్రజలు వెంటనే స్పందించడం గమనార్హం. బిఆర్ఎస్ పథకాల పట్ల ప్రజలు సానుకూలంగా ఉన్నారనే చర్చ జరుగుతోంది. పార్టీ మ్యానిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లి మూడోసారీ అధికారం చేజిక్కించుకోవాలనే వ్యూహంతో కేసీఆర్ విరివిగా సభల్లో పాల్గొంటున్నారు. ఆదివారం జరిగే రెండు సభల్లోనూ కేసీఆర్ పార్టీ మ్యానిపెస్టోపై మాట్లాడనున్నారు.

### 13 నుండి రెండో విడత సభలు

13 నుండి కేసీఆర్ రెండో విడత సభలు నిర్వహిచనున్నారు. 13న అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేటలోనూ, అదే రోజు సాయంత్రం పినపాక నియోజకవర్గం బూర్గంపాడులో సభ నిర్వహించనున్నారు. మళ్లీ 21న కేసీఆర్ రానున్నారు. ఈసారి వైరా, మధిరలో సభలు జరుగనున్నాయి. దీంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అన్ని నియోజకవర్గాలూ కవర్ కానున్నాయి.

# సైకో గాళ్లకు, పిచ్చోళ్లకు ఆసుపత్రి కట్టిస్తా...

**– కాంగ్రెస్ ఆధ్వర్యంలో దేశం నాశనం**
**– నేటి కేసీఆర్ సభను విజయవంతం చేయాలి**
**– మీడియా సమావేశంలో బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్**

2 లో









# సైకో గాళ్లకు, పిచ్చోళ్లకు ఆసుపత్రి కట్టిస్తా...

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో దేశం నాశనం నేటి కేసీఆర్ సభను విజయవంతం చేయాలి

## మీడియా సమావేశంలో బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్



**ఖమ్మం, నవంబర్ 4(మనం న్యూస్)**: ఖమ్మంలో కొంతమంది సైకోలు, పిచ్చోళ్లు తిరుగుతున్నారని, వారి కోసం పిచ్చాసుపత్రి కట్టిస్తానని మంత్రి, బిఆర్ఎస్ ఖమ్మం అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ పేర్కొన్నారు. ఆదివారం జరిగే ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని కోరారు. సభా స్థలి వద్ద శనివారం జరిగిన మీడియా సమావేశంలో పువ్వాడ మాట్లాడుతూ ఖమ్మం నగర ప్రజలు వేలదిగా తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ సభ ఖమ్మం నియోజకవర్గంతో పాటు ఇతర అభ్యర్థులకు కూడా ఉపయోగపడుతుందన్నారు. రాష్ట్రంలో ప్రజా ఆశీర్వాద సభలు ఎలా విజయవంతం అవుతున్నాయో మీకు తెలుసునని, ఈ సభ కూడా విజయవంతం అవుతుందని, అందుకే డిగ్రీ కాలేజీ గ్రౌండ్‌ను ఎంచుకున్నామని తెలిపారు. ప్రజలు ఆశించిన స్థాయి కంటే ఎక్కువ మంది వస్తారనే అంచనాతో ఉన్నామన్నారు. ఇక్కడ వాకర్స్ కోసం ఒక సభా స్టేజ్ నీ ఏర్పాటు చేశామని, సీఎం కెసిఆర్ భద్రతా దృష్ట్యా చిన్న వేదికను తొలగించామని, తిరిగి ఆ స్టేజ్ ని యధా ప్రకారం నిర్మిస్తామని, దాని కోసం లక్ష రూపాయలు డిపాజిట్ ను కళాశాల అకౌంట్ లో కూడా చేశామని తెలిపారు. ఇది తెలియని కొందరు పిచ్చి వాళ్ళు నోటికి ఏదోస్తే అదే మాట్లాడుతున్నారని విమర్శించారు. కొంతమంది నన్ను సైకో అంటున్నారు, ఖమ్మం చుట్టూ పక్కల చాలా మంది పిచ్చి వారు, సైకోలు తిరుగుతున్నారు. ఎన్నికల తర్వాత ఆ పిచ్చి వాళ్ళ కోసం ప్రత్యేకంగా ఒక పిచ్చి వాళ్లందరికి ఆసుపత్రి నిర్మిసామన్నారు. అందులో వాళ్లకు ఆధునిక వైద్యం ఇప్పిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశమే నాశనమైందన్నారు. మేమేమైనా గుడిని కానీ, చర్చిని కానీ, మస్జీద్ లను కానీ కూల్చామా, లేదా తిరిగి మేము ఆ స్టేజ్ నిర్మించబోమని చెప్పామా.. పనికిరాని మాటలు, ఊక దంపుడు మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. ఖమ్మంలో ఇసుక, మట్టి మాఫియా చేస్తున్నాం అంటున్నారు. ఖమ్మంలో అస్సలు ఇసుక ఎక్కడ ఉంది. గోదావరి, గంగ కృష్ణా నదులు ఉన్నాయా..? ఉన్నది మున్నేరు, అది కూడా రాళ్లతో ఉందని అన్నారు. సిఎం కేసీఆర్ పాల్గొనే ఈ సభకు ప్రజలు ముందస్తుగానే హాజరు కావాలని, 4 గంటల వరకు సభ ముగుస్తుందని అన్నారు. ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఎంపీ నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ విజయాన్ని కాంక్షిస్తూ ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాటు చేస్తున్నామని, సీఎం కెసిఆర్ తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందించామన్నారు. ఖమ్మం ఎంతలా అభివృద్ధి చెందిందో రాష్ట్రం మొత్తం అధే విధంగా అభివృద్ధి చెందిందన్నారు. ఎన్నికలు వచ్చాయి అంటే కాంగ్రెస్ వాళ్ళు ఊపుకుంటూ వస్తారని, వాళ్లు ఎప్పుడు కూడా తెలంగాణ ప్రజల గురించి ఆలోచించలేదని అన్నారు. వాళ్ళ పదవులు, అధికారం కోసం తప్పా..కాంగ్రెస్ మంచిగా ఉండి ఉంటే దేశంలో మతాల మధ్య చిచ్చు పెట్టే పార్టీ వచ్చేది కాదన్నారు. దేశంలో కేవలం తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే అభివృద్ధి జరిగిందన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పోటీ చేసే బీఆర్ఎస్ అందరినీ ప్రజలు గెలిపించాలని, ప్రజా ఆశీర్వాద సభకు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎంఎల్సి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధు, మేయర్ పునకొల్లు నీరజ, డిసిసిబి ఛైర్మన్ కూరాకుల నాగభూషయ్య, సుడా ఛైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, ఏఎంసి ఛైర్మన్ దోరేపల్లి శ్వేత, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు అమలు బిఆర్ఎస్‌తోనే సాధ్యం

## కారు గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా నన్ను గెలిపించండి

## మధిర బిఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్ రాజు

**మధిర, నవంబర్4(మనం న్యూస్):** ప్రజా సంక్షేమ పథకాలు అమలు టిఆర్ఎస్ తోనే సాధ్యమవుతాయనిమళ్లీ అధికారంలోకొచ్చే బి ఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలందరీ సహకారంతో మధిర మున్సిపాలిటీ ని మరింత అభివృద్ధి చేసేందుకు సహకరించవలసిందిగా బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజు తన ప్రచార కార్యక్రమం సందర్భంగా ప్రజలను కోరారు.తిరిగి బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అర్హులైన పేద మహిళలందరికీ రూ.400 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందిస్తాం అని,కెసిఆర్ బీమా ప్రతి ఇంటికి ధీమా కింద రూ.5 లక్షల రూపాయల బీమా సౌకర్యం కల్పిస్తాం అని,సౌభాగ్య లక్ష్మి పథకం కింద అర్హులైన మహిళలందరికీ రూ.3000/- వేల రూపాయలు జీవన భృతి అందిస్తాం అని,ఆరోగ్య రక్ష కింద రూ.15 లక్షల రూపాయల వరకు ఆరోగ్యశ్రీని వర్తింప కృషి చేస్తామని,100 పడకల ఆసుపత్రి నిర్మాణం సహా ఇంటిగ్రేటెడ్ మార్కెట్, మినీ ట్యాంక్ బండ్, ఇండోర్ స్టేడియం లాంటి అభివృద్ధిని అందించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే అని లింగాల కమల్ రాజు అన్నారు. ఈసారి తమ అమూల్యమైన ఓటును కారు గుర్తుపై వేసి మధిర ఎమ్మెల్యేగా తనను గెలిపించడం ద్వారా మధిర మరింత అభివృద్ధి చెందుతుందని ప్రజలంతా ఆలోచించి ఒక అవకాశాన్ని తనకు కల్పించవలసిందిగా ఆయన కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో బల హోదాలో ఉన్న ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం సభకు ముస్తాబైన ప్రకాశం స్టేడియం

## - గూడెం గులాబీమయం - వేలాదిగా తరలిరానున్న ప్రజలు, కార్యకర్తలు

## - వనమా గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్న పార్టీ శ్రేణులు



**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 4 (మనంప్రతినిధి) :** కొత్తగూడెంలో ఆదివారం నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద సభకు ప్రకాశం స్టేడియం ముస్తాబయింది. సీఎం సభ విజయవంతానికి పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తీవ్రస్థాయిలో కృషి చేస్తున్నారు. కెసిఆర్ ప్రసంగించే సభ స్థలితోపాటు సభ ప్రాంగణాన్ని తీర్చిదిద్దారు. స్టేడియం తో పాటు కొత్తగూడెం నియోజకవర్గం మొత్తం కెసిఆర్ రాకను పురస్కరించుకొని గులాబీ మయంగా మార్చారు. నియోజకవర్గంలో ఎక్కడ చూసినా కెసిఆర్ కు స్వాగతం పలికే భారీ కటౌట్లతోపాటు ఫ్లెక్సీలు, గులాబీ జెండాలు, తోరణాలతో నిండిపోయింది. నియోజకవర్గ మొత్తం అడుగడుగునా గులాబీ మాయమైంది. సభకు సుమారు 80 వేల మందిని తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. నియోజకవర్గంలోని గ్రామాలతో పాటు ఏ ఖ న్సి పా లి టీ ల లో ని వార్డులలో పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున జన సమీకరణ చేసి సభా స్థలికి తరలించేందుకు సర్వసన్నద్ధమయ్యారు. ఈ భారీ బహిరంగ సభకు డప్పు వాయిద్యాలు, నృత్యాలు, ద్విచక్ర వాహనలు, ఆటో,కార్ల ర్యాలీల ద్వారా పెద్ద ఎత్తున తరలి వచ్చేందుకు ఆయా గ్రామాల నాయకులు, ప్రజలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసుకున్నారు. సభ విజయవంతానికి ప్రతి ఒక్కరూ శక్తుల కృషి చేస్తున్నారు. కొత్తగూడెం బి ఆర్ ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు పార్టీ శ్రేణులు. వేలాదిగా తరలి రానున్న ప్రజలు కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను చేశారు. సభ పూర్తయ్యాక ప్రజలను ఇండ్లకు చేర్చేలా నాలికలు రూపొందించారు. సభ ప్రాంగణంలో ప్రజలు కార్యకర్తలకు ఇటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాటు చేశారు. స్టేడియంలో 150 మంది వాలంటీర్లను ఏర్పాటు చేసి సభకు వచ్చిన ప్రజలు కార్యకర్తలకు ఇబ్బందులు కలక్కుండా చర్యలు చేపట్టారు. సభకు వచ్చిన ప్రజలు కార్యకర్తల కోసం రెండు లక్షల మజ్జిగ ప్యాకెట్లు, రెండు లక్షల మంచినీటి ప్యాకెట్లను సిద్ధం చేసి ఉంచారు. వాలంటీర్ల ద్వారా మజ్జిగ, మంచినీటి ప్యాకెట్లను పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రసంగాన్ని ప్రతి ఒక్కరూ వీక్షించేలా స్టేడియం లోపల బయట 8 భారీ ఎల్ఈడి స్క్రీన్ లను ఏర్పాటు చేయించారు.



# పెద్ద అవినీతి పరుడు కేసీఆర్

**(మొదటి పేజీ తరువాయి)** ప్రభుత్వాన్ని ఇక రానివ్వబోమని, ప్రజల ప్రభుత్వం తీసుకొస్తామని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం దోపిడీ చేసిన ప్రతి పైసానూ రికవరీ చేస్తామన్నారు. అద్భుతాలు సృష్టించాం. ప్రజలకు అన్ని చేశామని బిఆర్ఎస్ పాలకుల మాటలు వింటుంటే నవ్వాలో? ఏమనలో అర్థం కావడం లేదన్నారు. ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని సోనియాగాంధీ తెలంగాణ ఇస్తే అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ పాలకులు రాష్ట్ర సంపద దోచుకుని అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారన్నారు. రాష్ట్ర సంపదను లూటీ చేసిన బిఆర్ఎస్ పాలకులు కాంగ్రెస్ పార్టీ ఇన్నేళ్లు ఏం చేసిందని మాట్లాడటం సిగ్గుచేటన్నారు. కండ్లు, చెవులు, మెదడు ఉంటే బిఆర్ఎస్ పాలకులకు కాంగ్రెస్ ఏం చేసిందో కనిపిస్తుందన్నారు. ముదిగొండలో పంటలు పండడానికి పారుతున్న ప్రతి నీటి బొట్టు కాంగ్రెస్ కట్టిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఫలితమేనన్నారు. ఈ ప్రాజెక్టు వల్ల పంటలు పండి ఐదు వేళ్ళతో అన్నం తింటున్న వాళ్లు కాంగ్రెస్ ఏం చేసింది అనడం దౌర్భాగ్యమన్నారు. రోడ్లు, బడులు కట్టించింది, ఇండ్ల స్థలాలు ఇచ్చి, ఇందిరమ్మ ఇండ్లు కట్టించింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. పేదలు మూడు పూటలు తినాలని రేషన్ దుకాణాల ద్వారా 9 నిత్యావసర సరుకులు ఇచ్చిందన్నారు. వృద్ధులకు వికలాంగులకు పింఛన్ ఇచ్చింది, వందరోజుల ఉపాధి హామీ పని కల్పించింది, పేదలకు మెరుగైన కార్పొరేట్ వైద్యం అందించడానికి రాజీవ్ ఆరోగ్యశ్రీ కార్డు ఇచ్చింది, పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవడానికి ఫీజు రీయింబర్స్మెంట్ పథకం తీసుకొచ్చింది, మహిళా సమభావన సంఘాలకు వడ్డీలేని రుణాలు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. కండ్లు ఉన్న మీకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఇవన్నీ కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. అమ్మహస్తం పథకాన్ని అటుకెక్కించి రేషన్ దుకాణాలను బియ్యం దుకాణాలుగా మార్చిన బిఆర్ఎస్ తమది సంక్షేమ ప్రభుత్వం అంటే ఎట్లా? నమ్మాలన్నారు. ఆడపిల్లలు చదువుకోవడానికి, పెళ్లి చేసుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల పదహారు వేలు ఇచ్చే పథకాన్ని చంపేసి సీఎం కేసీఆర్ షాది ముబారక్, కళ్యాణ లక్ష్మి పథకాన్ని తెచ్చి లక్ష రూపాయలు ఇవ్వడం ఇదెక్కడి న్యాయమన్నారు. రెండు లక్షల పథకాన్ని లక్ష కుదిరించడమేనా బంగారు తెలంగాణ పాలన? అని ప్రశ్నించారు. పింఛన్లు ఆలుమగలకు కాకుండా మొగుడికి ఇస్తే పెళ్ళానికి, పెళ్ళానికి ఇస్తే మొగుడికి కోత పెట్టడం ఇదేమి పాలనన్నారు. ధనిక రాష్ట్రంలో ప్రజల ఆదాయం పెరగాలి కానీ, ప్రజలకు ఇచ్చే దాంట్లో కోతలు కోసి అభివృద్ధి, సంక్షేమం చేశామని గొప్పలు చెప్పుకుంటే ఎట్లా? అని ప్రశ్నించారు. పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో చేసిన ఐదు లక్షల కోట్ల అప్పు, 18 లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ ఏమైందన్నారు. లక్ష కోట్ల రూపాయలతో కట్టిన కాళేశ్వరం మేడిగడ్డ బ్యారేజీ బిఆర్ఎస్ పాలకుల అవినీతి వల్ల ఇప్పుడు పనికిరాకుండా పోయిందన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పంపిణీ చేస్తున్న 6 గ్యారంటీ కార్డులు చాలా విలువైంది భద్రపరచుకోవాలని కోరారు. కుల మత రాజకీయాలకతీతంగా అందరికీ ఆరు గ్యారెంటీలు అందిస్తామన్నారు.

# ఐదేళ్ల భవిష్యత్తుకి 23రోజులు కష్టపడండి

**– ఎన్ని పనులున్నా ఓపికచేసుకుని ఎన్నికలపై దృష్టిపెట్టండి**
**– నేలకొండపల్లి, కూసుమంచి బూత్ కమిటీల సమావేశాల్లో తుమ్మల, పొంగులేటి**



**నేలకొండపల్లి / కూసుమంచి, నవంబర్ 4(మనం న్యూస్)ః** ఎన్నికల కురుక్షేత్రానికి ఇంకా తక్కువ రోజులే మిగిలి ఉన్నాయి... ఎన్ని పనులున్నా ఓపిక చేసుకుని ఎన్నికలపై దృష్టి పెట్టండి... ఇందిరమ్మ రాజ్యం కోసం కృషి చేయండి... తద్వారా ఐదేళ్ల భవిష్యత్తు ఉంటుందని మేము హామీ ఇస్తున్నాం' అని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. నేలకొండపల్లి మండలంలోని సీతారామ ఫంక్షన్ హాల్లో, కూసుమంచి మండలంలోని బి.వి. రెడ్డి ఫంక్షన్ హాల్లో శనివారం కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీ సభ్యుల అవగాహన సమావేశం జరిగింది. వేర్వేరు సమయాల్లో జరిగిన ఈ సమావేశాలకు తుమ్మల, పొంగులేటి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడిచిన పదేళ్లలో బీఆర్ఎస్ పాలనలో యావత్ తెలంగాణ రాష్ట్రం తీవ్రంగా వెనుకబాటుకు గురైందని విమర్శించారు. రెండు సార్లు మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ఈసారి కూడా ఓట్లు దన్నుకొని ప్రజలను మోసగించేందుకు శతవిధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ప్రధానంగా ఈసారి జరగబోయే ఎన్నికల్లో డబ్బు ఎరగా చూపి ప్రజలను మభ్యపెట్టేందుకు బీఆర్ఎస్ ప్రయత్నిస్తుందని ఆరోపించారు. వీటన్నింటిని తిప్పికొట్టాలంటే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అమలుచేయబోయే ఆరు గ్యారెంటీలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని సూచించారు. దాంతో పాటు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కల్పించిన సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని, లబ్ధి పొందిన వారి వివరాలను సేకరించి ప్రజలకు ఉదాహరణగా చూపాలని సూచించారు. ఈ 23రోజుల పాటు శక్తివంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కొత్తపాత అనే తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, జిల్లా నాయకులు రాయల నాగేశ్వరరావు, మానుకొండ రాధాకిషోర్ తో పాటు ఆయా మండలాల కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, నూతనంగా నియమించిన బూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మదన్ లాల్ ను అదరించండి...అండగా ఉంటాడు

**..సంక్షేమ పథకాలు అమలు కేసీఆర్ తోనే సాధ్యం**



**వైరా, నవంబర్ 4(మనం న్యూస్)ః** వైరా మున్సిపాలిటీ పరిధిలోని వైరా రింగ్ రోడ్ నుండి పాత బస్టాండ్ సెంటర్ వరకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు శనివారం ఇంటింట ప్రచారం నిర్వహించారు. వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బానోత్ మదన్ లాల్ విజయానికాంక్షిస్తూ ప్రచారం కొనసాగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి పేరుపేరునా ప్రతి ఒక్కరిని గుర్తించుకునే బానోత్ మదన్ లాల్ ను గెలిపించాలని కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో భానోత్ మదన్ లాల్ ను గెలిపించుకుంటే నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిన కేసీఆర్ పాలన చూడండి, గతంలో పాలకుల పాలన చూడండి అని వివరించారు. అన్ని వర్గాల అభివృద్ధి ధ్వేయంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పనిచేస్తున్నారని మరోసారి అభివృద్ధికి పట్టం కట్టి వైరా నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బానోత్ మదన్ లాల్ ను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముల్లపాటి సీతారాములు, దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణర్జునరావు, వైరా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పసుపులేటి మోహనరావు, వర్తక సంగం అధ్యక్షులు కౌన్సిలర్ వనమా విశ్వేశరావు, బీఆర్ఎస్ మండల పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, మద్దెల రవి ,బీఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ కాపా మురళీకృష్ణ, భూమాత కృష్ణమూర్తి ,కౌన్సిలర్ డాక్టర్ కోటయ్య, కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్, పట్టణ మహిళా అధ్యక్షురాలు బాణోత్ సక్కుబాయి, మాజీ వైస్ ఎంపీపీ తన్నీరు జ్యోతి ,మేదరమెట్ల శ్రీనివాసరావు, మాదినేని దుర్గాప్రసాద్, ఏదునూరి శ్రీనివాసరావు,రెబ్బవరం సర్పంచ్ సాదం రామారావు,తాటిపూడి సర్పంచ్ భట్ట భద్రయ్య,కో ఆప్షన్స్ సభ్యుడు బీబా,అదురి ప్రేమ్ కుమార్, నూకల వాసు, కరీముల్లా ,మోరంపూడి బాబు,దొంతేబోయన గోపి, మోటపోతుల సురేష్ ,దాసరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# 9న దూదేకుల ఆత్మీయ సమ్మేళనం



**ఖమ్మం, నవంబర్ 4(మనం న్యూస్)ః** ఈ నెల 9 గురువారం ఉదయం 9:30 లకు ఆర్టీవో ఆఫీస్ ఎదురుగా ఉన్న అశోక్ ఫంక్షన్ హాల్ లో దూదేకుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు తెలంగాణ నూర్ భాషా దూదేకుల ముస్లిం మైనార్టీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ బాషా తెలిపారు. దూదేకులను బీసీఈ లో కలపకపోవడం వల్ల విద్యార్థులకు జరగబోయే అన్యాయం మరికొన్ని సమస్యల మీద చర్చించడం జరుగుతుందని తెలిపారు . దూదేకులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎంతోమంది మంత్రులను , అధికారులను కలిసినా స్పందించకపోవడం చాలా బాధాకరమన్నారు. అదే రోజు ఖమ్మం జిల్లా కమిటీ , నగర కమిటీ, డివిజన్ కమిటీలు మరికొన్ని మండలాల కమిటీలు వేయడం జరుగుతుందని పేర్కొన్నారు .ఈ ఆత్మీయ సమ్మేలానికి దూదేకులంతా అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు జానీ బేగం , జిల్లా మహిళ అధ్యక్షురాలు షేక్ షకీనా బి , జిల్లా నాయకులు ఎస్కే రహీం , సైదులు , రహీం పాషా , నగర అధ్యక్షులు షేక్ రసూల్ , చిన్నప్పుడు రహీం మౌలానా , సైదా హుస్సేన్ , రషీద్ మియా , మస్తానా సాహెబ్ , దుర్గ సాహెబ్ , పండు , సైదులు పాల్గొన్నారు .

# బీఆర్ఎస్ కు భారీ షాక్...!

**– పార్టీ మండల ఉపాధ్యక్షులు వెంపటి రవి కాంగ్రెస్ లో చేరిక**
**– ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు భుజంగరావుతో పాటు మరికొన్ని కుటుంబాలు**
**– కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పొంగులేటి శ్రీనివాస రెడ్డి**



**ఖమ్మం రూరల్, నవంబర్ 4(మనం న్యూస్)ః :** పాలేరు నియోజవవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి పార్టీకి చెందిన నేతలు షాక్ ల మీద షాక్ లు ఇస్తూ వస్తున్నారు. తాజాగా ఇటీవల ఆ పార్టీకి రాజీనామా చేసిన మండల ఉపాధ్యక్షులు వెంపటి రవి, ఎస్సీ సెల్ రూరల్ మండల ఉపాధ్యక్షులు వడ్లకుండ భుజంగరావుతో పాటు వరంగల్ క్రాస్ రోడ్, ఎదులాపురం గ్రామాలకు చెందిన ఆ పార్టీ నాయకులు మెట్టి వీరయ్య, పొన్నం రాము, మాతంగి వినోద్, కొక్కురాజు, వెంపటి వీరయ్య, వెంపటి నర్సింహారావు, గంధం నాగేశ్వరరావు, వేర్పుల వీరయ్య, ఏపూరి ఉపేందర్, గుండెపూడి భాస్కర్, నూనె ఉమేష్, జూశెట్టి విజయలక్ష్మి, కొనకాల అప్పారావుతో పాటు సుమారు 150 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ పాలేరు నియోజకవర్గ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఎదులాపురం గ్రామశాఖ అధ్యక్షుడు సురేష్ నాయక్ ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. ఈ కార్యక్రమంలో టీపీసీసీ నాయకులు రాయల నాగేశ్వరరావుతో పాటు పలువురు నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు ఉన్నారు.

## పాలేరు కాంగ్రెస్ అభ్యర్థిగా శీనన్న నామినేషన్

**– పొంగులేటి తరపున పత్రాలు దాఖలు చేసిన సోదరుడు ప్రసాద్ రెడ్డి**




**ఖమ్మం రూరల్, నవంబర్ 4(మనం న్యూస్)ః** పాలేరు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తరపున ఆయన సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి శనివారం నామినేషన్ దాఖలు చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజేశ్వరికి ఖమ్మం రూరల్ తహసీల్దార్ కార్యాలయంలో నామినేషన్ ప్రతులు అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మద్దినేని స్వర్ణకుమారి, జిల్లా నాయకులు బైరు హరినాథబాబు, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బొడ్డు బొందయ్య, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వడిత్యా పెట్రామ్ నాయక్ ఉన్నారు.

**9వ తేదీన శీనన్న దాఖలు.. రాబోయేది భారీ విజయం..**

పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తరపున నామినేషన్ దాఖలు చేశాక.. విలేకరులతో పొాగులేటి ప్రసాద్ రెడ్డి మాట్లాడారు. పాలేరు ప్రజలు శీనన్నను భారీ మెజారిటీతో గెలిపించుకోబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. ఈనెల 9వ తేదీన పొంగులేటి శీనన్న పాలేరు ఎన్నికల కార్యాలయానికి వచ్చి స్వయంగా తన నామినేషన్ దాఖలు చేస్తారని ప్రకటించారు.

## పైనంపల్లి గ్రామానికి చెందిన 50 కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరిక

**నేలకొండపల్లి, నవంబర్ 4(మనం న్యూస్)ః**

నేలకొండపల్లి పట్టణంలోని శ్రీ సీతారామ ఫంక్షన్ హాల్ నందు పైనంపల్లి గ్రామానికి చెందిన మండల మాజీ రైతు కన్వీనర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు యడవల్లి సైదులు, కోమర దుర్గా ప్రసాద్, రెడ్డిమళ్ళ వెంకట్రామిరెడ్డి, మల్లెల రామాచారి, కారంగుల సత్యం, తదితరులు 50 కుటుంబాల వారు మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , పాలేరు నియోజకవర్గ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు. వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# ఆరు గ్యారెంటీలు కాంగ్రెస్ కు బ్రహ్మాస్త్రాలు

.. కర్నాటక ప్రభుత్వం పై తప్పుడు ప్రచారాలు ... బిఆర్ఎస్ నీచ సంస్కృతికి నిదర్శనాలు
.. రాష్ట్రంలో కాంగ్రెస్ గాలే వీస్తుంది ... టిపిసిసి మాజీ కార్యనిర్వహక అధ్యక్షులు,మీడియా కమ్యూనికేషన్ అధ్యక్షులు జెట్టి కుసుమ కుమార్

**ఖమ్మం, నవంబర్ 4(మనం బ్యూరో):** ఆల్ ఇండియా కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలు కాంగ్రెస్ గెలుపునకు బ్రహ్మాస్త్రాలు అని టిపిసిసి కార్యనిర్వాహక అధ్యక్షులు, టిపీసీసీ మీడియా కమ్యూనికేషన్ ఛైర్మన్ జెట్టి కుసుమ కుమార్ స్పష్టం చేశారు. శనివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో నగర కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ జావేద్ తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంతో పాటు దేశవ్యాప్తంగా కాంగ్రెస్కు అనుకూలమైన గాలి వీస్తుందని రాహుల్ గాంధీ జోడో యాత్రతో అది సాధ్యపడిందని అన్నారు. కర్ణాటక రాష్ట్రంలో ప్రకటించిన ఐదు గ్యారెంటీలతో అధికారం సాధ్య పడిందని ప్రకటించిన విధంగానే ప్రమాణ స్వీకారం రోజునే ఐదు గ్యారంటీ అమలకు సంతకాలు చేయడం జరిగిందని గుర్తు చేశారు. అక్కడ జరుగుతున్న అభివృద్ధిపై తెలంగాణ బీఆర్ఎస్ నేతలు తెలంగాణలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఇది వారి నీచ సంస్కృతికి నిదర్శనమని హితవు పలికారు. కాంగ్రెస్ పూర్తి చేసిన ప్రాజెక్టులను బిఆర్ఎస్ రీ డిజైన్ పేరుతో వేలకోట్ల స్కాములు చేసిందని తెలిపారు. మేడిగడ్డ కాలేశ్వరం, అన్నారం, సుందిల్ల డ్యాం లు కూడా భవిష్యత్తులో కూడా మంపునకు గురి




అయ్యే అవకాశం ఉందని కేంద్ర డ్యాం సేఫ్టీ అధికారులు హెచ్చరిస్తున్నారని అన్నారు. తానే ఇంజనీర్ అవతారం ఎత్తి డ్యాములు పై పూర్తి అవగాహన ఉన్నోడిలా ప్రగల్భాలు పలికిన కేసీఆర్ ఇప్పుడు కాలేశ్వరం మేడిగడ్డపై లోపం పై ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అన్ని వర్గాల ప్రజలు కేసీఆర్ను ప్రగతిభవన్ నుండి ఫామ్ హౌస్ కి తోలేందుకు సిద్ధమయ్యారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడం ఖాయమని డిసెంబర్ 9 సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా ఆరుగారంటీల అమలకు మొదటి సంతకం చేయడం ఖాయమని తెలిపారు. అంతేకాకుండా టిఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన అవినీతిపై ఛార్జ్ షీట్ లు వేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు టీపీసీసి అధికార ప్రతినిధి బొజ్జా సంధ్యారెడ్డి, నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు ఖమ్మం నియోజకవర్గ పిసిసి సభ్యులు మాహ్మద్ జావేద్, జిల్లా యువజన కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్, రాష్ట్ర మైనారిటీ నాయకులు బి యచ్ రబ్బాని, జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొంటెముక్కల నాగేశ్వరరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చోటా బాబా, మిక్కిలినేని నరేందర్, అబ్దుల్ ఆహాద్, గడ్డికొప్పుల ఆనంద రావు తదితర నాయకులు పాల్గొన్నారు.

# పాలేరు గడ్డ మీద గులాబీ జెండా ఎగరాలి

## ఇస్లావత్ తండాను దత్తత తీసుకుంటా : కందాళ

**తిరుమలాయపాలెం, అక్టోబర్ 4 (మనం న్యూస్):** మండల పరిధిలోని ఇస్లావత్ తండా దవ్మాయిగూడెం కేశవపురం తెట్టెలపాడు తిప్పారెడ్డిగూడెం జల్లేపల్లి అజ్మీర్ తండా హైదర్ సాయి పేట పడమటి తండా ఆయా గ్రామాల్లో పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ ఒక్కసారి ఆలోచించాలి, ఎక్కడైనా సమస్య ఉందని తెలిస్తే ముందు పోలీస్ వాళ్ళను పంపిస్తారు. కానీ నేను నా జనం దెగ్గరకు వస్తాను. సమస్య ఎక్కడున్నా నేనే వస్తా, సమస్య ఉందని పారిపోయే వాడు కాదు ఈ కందాళ. మీరు గెలిపించిన ఎమ్మెల్యే నేను..నన్ను అడిగే హక్కు మీకుంది..పని చేసే బాధ్యత నాకుంది..మీ ఆశీర్వాదం ఇలాగే కొనసాగి మళ్లీ ఈ పాలేరు గడ్డ మీద కేసీఆర్ గారి గులాబీ జెండా ఎగరాలి. మీకు మాట ఇస్తున్న ఇస్లావత్ తండాను దత్తత తీసుకుంటాను. వచ్చే వర్షావకాలం లోపు అన్ని సిసి రోడ్లు డ్రైనేజీలు వేయించే బాధ్యత నాది. పాలేరు ప్రజలు నాకు దేవుడు లాంటి వారు. మీరందరూ కలిసి ఈ ఎన్నికల్లో ఆశీర్వదించి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బాష బోయిన వీరన్న, ఎంపీపీ బోడ మంగీలాల్, కోపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ చావా వేణుగోపాలకృష్ణ, సొసైటీ వైస్ చైర్మన్ చామకూరి రాజు, పిండిప్రోలు ఎంపీటీసీ పులు గుజ్జు



వెంకటేశ్వర్లు, సర్పంచులు వంచర్ల అలివేలమ్మ, సత్యనారాయణరెడ్డి, అచ్చమ్మ, చంద్రనాయక్, దేవరం దేవేందర్ రెడ్డి, బోడ మంచ నాయక్, ఆలస్యం నాగేశ్వరరావు, చిర్రా కృష్ణయ్య, పుసులూరి రమేష్ ,ఉన్నం వెంకన్న, జక్కుల వీరన్న, పుసులూరి ధనుంజయ, గుగులోత్ శ్రీను, గుంటి పుల్లయ్య ,లపంగి రాములు తదితరులు పాల్గొన్నారు.

# మేకల తండ పంచాయతీ లో బిఆర్ఎస్ కి మూకుమ్మడి రాజీనామాలు

**తిరుమలాయపాలెం, అక్టోబర్ 4 (మనం న్యూస్):** మండల పరిధిలోని మేకల తండా గ్రామపంచాయతీ శివారు కుక్కల తండా గ్రామంలో సుమారు 70 కుటుంబాలు బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి విడిపోయిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ తండా గ్రామాలకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందించలేదని తండాలంతా అస్తవ్యస్తంగా ఉన్నాయని ఒక కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే తండాలో అభివృద్ధి చెందుతూనే నమ్మకంతో సుమారు 70 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ తీర్థం బతుకుతున్నట్లు జై భీమ్ ఎస్టి పాలేరు నియోజకవర్గ కోఆర్డినేటర్ బానోతు రమేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దొరల పాలన గడీల పాలన సాగిస్తున్నారని దీనంతటికీ ముఖ్యమంత్రి కేసరి కారణమని ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ని గద్దె దింపించేందుకు పాలేరు నియోజకవర్గంలోని గిరిజనలంతా కాంగ్రెస్ పార్టీ వైపు



మొగ్గుచూపుతున్నారని 75 సంవత్సరాలం కాంగ్రెస్ పార్టీని దీవించింది అని ఆయన అన్నారు. పాలేరు కాంగ్రెస్ పార్టీకి కంచుకోటని ఒక కాంగ్రెస్ పార్టీతోనే గిరిజనులకు న్యాయం జరుగుతుందని నమ్ముతున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు బి బద్రు బి మంగు బాపు తదితరులు పాల్గొన్నారు

## యస్.బి.ఐ.టి.లో ప్రాంగణ నియామకాలు



**ఖమ్మం, నవంబర్ 4(మనం న్యూస్):** యస్.బి.ఐ.టి ఇంజనీరింగ్ కళాశాల యందు కొలాబరా కంపెనీ వారి ఆధ్వర్యంలో శుక్రవారం ప్రాంగణ నియామకాలు జరిగాయి. కాగా కళాశాల నుండి 27 మంది విద్యార్థులు ఎంపిక అయినట్లు కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. రెండు దఫాలుగా జరిగిన ఈ ఎంపికలలో విధ్యార్థుల ప్రతిభ ఆధారంగా వారిని ఎన్నుకున్నట్లు తెలిపారు. ఆర్థిక మాంద్యం తీవ్రంగా ఉన్న ఈ తరుణంలో కుడా తమ విద్యార్థులు ఉద్యోగాలు సాధించడం చాలా గర్వంగా ఉందని వారు అభిప్రాయపడ్డారు. మారుతున్న సాంకేతికతను గుర్తించి విద్యార్థులకు తగు శిక్షణను ఇప్పించి.. వారిని సాఫ్ట్వేర్ పరిశ్రమకు సిద్ధంగా తీర్చిదిద్దుటకు తమ కళాశాల ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి తెలిపారు. రానున్న రోజులలో మరిన్ని నియామకాలను చేపడతామని వారు ఆశించారు. తమ కళాశాల నుండి మొదటి విడతలోనే 27 మంది విద్యార్థులు ఎంపిక అవడం మిగిలిన విధ్యార్థులకు స్ఫూర్తిని ఇచ్చిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. రాజ్ కుమార్ తెలిపారు. కొలాబరా వంటి ప్రఖ్యాతగాంచిన బహుళజాతి సంస్థలను తమ కళాశాల విద్యార్థులు ఆకర్షించడం, ఎంపికైన విద్యార్థులకు 3.5 లక్షల ప్యాకేజ్ అందించడం చాలా సంతోషాన్ని ఇచ్చిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొలాబరా సంస్థ ప్రతినిధి సోనుత్యాగి. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ అమిత్ బింధాజ్, ఎకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డాక్టర్ జె. రవీంద్రబాబు, డాక్టర్ యన్. శ్రీనివాసరావు, టి.పి.ఒ.లు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మున్సిపాలిటీలో మదన్ లాల్ ప్రచారం

**వైరా, నవంబర్ 3 (మనం న్యూస్):**



వైరా మున్సిపాలిటీ పరిధిలో 20,1,2, 3 ,4 వార్డుల లో వైరా నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ ఆదివారం పర్యటిస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా భానోత్ మదన్ లాల్ ఉదయం 8 గంటలకు శాంతినగర్ 20వ వార్డు కు చేరుకుంటారు. అక్కడ నుండి 1,2,3,4 వార్డులలో కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున బీఆర్ఎస్ శ్రేణులు ప్రజాప్రతినిధులు నాయకులు,కార్యకర్తలు పాల్గొనాలని ఆ పార్టీ నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు.

## పలు కుటుంబాలకు ఉప సర్పంచ్ ఆర్థిక సహాయం

**ఏన్కూరు, నవంబర్ 4(మనం న్యూస్):**



ఆరికాయలపాడు గ్రామ ఉపసర్పంచ్ గుడ్ల వెంకటేశ్వరరావు పలు కుటుంబాలను పరామర్శించి, వారికి ఆర్థిక సహాయం అందజేశారు. శనివారం మండల పరిధిలోని శ్రీరామగిరి ఎస్సీ కాలనీకి చెందిన కొలకాని చిట్టిబాబు చెట్టుపై నుండి కిందపడి బలమైన గాయాలు కావడంతో గత రెండు సంవత్సరాలుగా మంచానికే పరిమితం అయ్యాడు. అదే గ్రామానికి చెందిన గుండ్ర వెంకటి సతీమణి మరియమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులతో ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకొని శనివారం ఉదయం ఆయా కుటుంబాలను పరామర్శించి వారికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో దురిశెట్టి సాగర్, దీవెల రామారావు, దుంపల భాస్కర్, కొలగాని ధనమ్మ, శీలం రాంబాబు, సిలువేరు రామారావు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి

- వైరా బిఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్ లాల్
- గ్రామాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం
- హారతి పట్టి స్వాగతం పలికిన మహిళలు



**ఏన్కూరు, నవంబర్ 4(మనం న్యూస్)**: కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే బిఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయని వైరా బిఆర్ఎస్ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ ధీమా వ్యక్తం చేశారు. శనివారం మండల పరిధిలోని భీమ్లా తండా, మునియా తండా, భద్రుతండా, ఒంటెగుడిసె, రామా తండా, నాచారం, గంగుల నాచారం, కాలనీ నాచారం, మేడేపల్లి, రేపల్లెవాడ, రాజుల పాలెం, హిమాంనగర్, అక్కినాపురం తండా, భగవాన్ నాయక్ తండా గ్రామాల్లో జిల్లా దిశా కమిటీ సభ్యులు బాదావత్ బాలాజీ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. తొలుత నాచారం శ్రీఅద్భుత వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి, ఎమ్మెల్యే రాములు నాయక్ తో కలిసి ప్రచారాన్ని ప్రారంభించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు, మళ్లీ అమలు చేయబోయే సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేసే తనను నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించాలని, తద్వారా నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ కల్లబొల్లి మాటలు నమ్మి మోసపోవద్దని, బిఆర్ఎస్ పథకాలనే కాపీ కొట్టి మేనిఫెస్టో రూపొందించారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలకే గ్యారంటీ లేదన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని మదన్ లాల్ కోరారు. బిఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని, కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బాదావత్ బుజ్జి, పార్టీ మండల అధ్యక్షుడు బానోతు సురేష్ నాయక్, గార్లఒడ్డు ఆలయ అభివృద్ధి చైర్మన్ భూక్య చందులాల్, ఎంపీటీసీ వాసిరెడ్డి వెంకటేశ్వర్లు, సొసైటీ డైరెక్టర్లు ఇంజం పుల్లయ్య, కొనకంచి వెంకటేశ్వర్లు, సర్పంచులు భూక్య శివ, వర్స మల్లేష్, వినోద్, భూక్య విజయకుమారి, ఉప సర్పంచులు నామ వెంకయ్య, వేముల రమేష్, నాయకులు యండ్రాతి మోహన్ రావు, భూక్య బాలాజీ, మాదినేని అశోక్, పొన్నం హరికృష్ణ, ఏరువ నవీన్, ముదిగొండ నాగేశ్వరరావు, పఠాన్ జలాల్ ఖాన్, పిల్లలమరి రాంబాబు, పూర్ణకంటి నాగరాజు, అజ్మీర రైలు, శంకర్, నజీర్, వేణు, రాజు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# అమరుల ఆశయాల సాధన కోసం పోరాడుదాం...

## సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా మండల కార్యదర్శి కోర్సా రామకృష్ణ




**ములకలపలి, నవంబర్ 4(మనం న్యూస్)**: ములకలపల్లి మండలంలో మొగరాలగుప్ప గ్రామంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రజా సంఘాల మండల కమిటీ సభ్యులు కీసారి బాబురావు, కిసారీ గోపాలరావు అధ్యక్షతన అమరవీరుల సంస్మరణ సభ జరుపుకోవడం జరిగింది. ఈ అమరవీరుల సంస్మరణ సభకు ములకలపల్లి,అన్నపురెడ్డిపల్లి సంయుక్త మండలాల కార్యదర్శి కోర్సా రామకృష్ణ పాల్గొని సభను ఉద్దేశించి మాట్లాడుతూ.భూమికోసం, భూక్తి కోసం,పీడిత ప్రజల విముక్తి కోసం,కార్మిక వర్గ హక్కుల కోసం,సామ్యవాద స్థాపన లక్ష్యంతో ఈ గడ్డమీద ఎన్నో పోరాటాలు జరిగేయని భారత కమ్యూనిస్టు ఉద్యమం త్యాగాలతో పూనితమైంది.అందులో విప్లవోద్యమం మరింత రక్తాక్షరాలు లిఖించింది.భారత కమ్యూనిస్టు ఉద్యమ లో ఎందరో వీరులు తమ ప్రాణాలర్పించారుఅని. 1925లో ఏర్పడ్డ కమ్యూనిస్టు పార్టీ నిర్బంధాల మధ్య,త్యాగాల మధ్య,ఆటుపోట్లతో ఎదిగింది.కార్మిక వర్గ,రైతంగ పోరాటాలు ఎన్నో నిర్మించింది.కుట్ర కేసులను ఎదుర్కొన్నది.ఎందరో ప్రాణ బలిదానాలు చేశారు. కమ్యూనిస్టు ఉద్యమంలో ఎందరో తమ ప్రాణాలర్పించారు తెలుగు మగాణం మీద సాగిన విరోచిత తెలంగాణ సాయుధ పోరాటంలో 4,000 మంది కమ్యూనిస్టు యోధులు వీరమరణం పొందారు అని.నిజం నిరంకుశత్వాన్ని ఎదిరించి సంఘం సింగమై కదిలి జమీందారీ,జగిర్ధార్ కోటాలు కూల్చి 3000 గ్రామాలలో ఎర్రజెండా రాజ్యాన్ని స్థాపించింది 10 లక్షల ఎకరాల భూమిని పంచి,వెట్టిచాకిరిని రద్దు చేసిన ఆ పోరాటం చరిత్రత్మకమైనదనీ.మట్టి మనసులను విప్లవ యోధులుగా మరిచిన చరిత్ర దానిదని.బొంబాయి సూరత్ ,అహ్మదాబాద్ ,కలకత్తా మద్రాసు,హైదరాబాద్ లో కార్మిక వర్గ పోరాటాలు వెల్లువిరిచాయి.భారత విప్లవోద్యమంలో,స్వతంత్ర ఉద్యమంలో,భగత్ సింగ్,ఆజాద్,అల్లూరి,కర్తార్ సింగ్ లాంటివారు ఎందరో వీర కిషోర్లు తృణప్రాయంగా ప్రాణాలర్పించారు.నగ్జల్బబరి తరంలో కామ్రేడ్ సత్యనారాయణ సింగ్, చారు మంజుధరి,కానూ సన్యల్,దేవులపల్లి,తరిమెళ్ళ నాగిరెడ్డి,చంద్ర పుల్లారెడ్డి,కొల్లా వెంకయ్య,మాదాల నారాయణస్వామి,పైలా వాసుదేవరావు,శ్రీకాకుళ పోరాటంలో అమరులు,గోదావరి లోయ పోరాటాల వారదులుగా సారుదులుగా సరైన పంథా కోసం జీవితాంతం శ్రమించిన కామ్రేడ్స్ రాయల సుభాష్ చంద్రబోస్,డి వి కృష్ణ,పొట్ల రామనర్సయ్య,నీలం రామచంద్రయ్య,గడ్డం వెంకట్రామయ్య,కాంచనపల్లి అమరవీరులు,విద్యార్థి ఉద్యమ నాయకులు కామ్రేడ్ జార్జి రెడ్డి,జంపాల చంద్రశేఖర్ ప్రసాద్,శ్రీపాద శ్రీహరి లాంటి వారు ఎందరో వందలాదిమంది వీరులు ప్రాణాలర్పించి అమరులయ్యారు అని మాట్లాడారు.మనమందరం విప్లవద్యమాన్ని ముందుకు తీసుకుపోవడానికి శపథం పూనాలని ఉద్యమాలలో ప్రాణాలర్పించిన అమరులను యాది చేసుకోవడం మన బాధ్యత అమరవీరుల ఆశయాలను ముందుకు సాగించాలని,అమరుల త్యాగం వృధా పోదు అని అమరవీరులకు విప్లవ జోహార్లు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కొండ్రు నగేష్, కోర్స పోతురాజు,కీసరి శేఖర్ బాబు,కోర్స వెంకటేష్,సున్నం శ్రీను,కొండ్రు సీతారాములు,కోర్స లక్ష్మడు,కోర్స దారయ్య తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో శనివారం నామినేషన్లు

**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 4 (మనంప్రతినిధి)**: 5వ ఆదివారం ప్రభుత్వ సెలవు అయినందున నామినేషన్లు స్వీకరించబడవని జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. 6వ తేదీ సోమవారం నుండి 10వ తేదీ వరకు యధావిధిగా ఉదయం 11 గంటల నుండి.సాయంత్రం 3 గంటల వరకు నామినేషన్ల స్వీకరిస్తారని చెప్పారు.శనివారం రెండవ రోజు నియోజకవర్గాల వారిగా దాఖలైన నామినేషన్ వివరాలు. (110 )పినపాక పాయం వెంకటేశ్వర్లు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ,111- ఇల్లందు కోరం కనకయ్య, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ భూక్యా మంగీలాల్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ,(117)కొత్తగూడెం ఎర్ర కామేశ్వర్, బహుజన సమాజ్ పార్టీ అవుతుపల్లి రామ లింగేశ్వరావు, ఆమ్ ఆద్మీ పార్టీ ,(118)అశ్వారావుపేటమెచ్చా నాగేశ్వరావు, భారత రాష్ట్ర సమితి (బి ర్ ఎస్ ), 119- భద్రాచలం పంద్రా హేమసుందర్, స్వతంత్ర అభ్యర్థి. మొత్తం 7 మంది అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు.

## ప్రపంచ శ్రేయస్సుకై మండల దీక్ష



**ఆళ్లపల్లి నవంబర్ 04 (మనం న్యూస్)**: ప్రపంచ శ్రేయస్సుకే మండల దీక్ష చేయడం జరుగుతుందనీ ఈ దీక్ష నవంబర్ 7 ,2023 తేదీ నుండి డిసెంబర్ 16, 2023 తేదీ వరకు కొనసాగుతుందని అందరూ బాగుంటేనే మనం బాగుంటాము, ప్రపంచ శ్రేయస్సే మన శ్రేయస్సు అన్న భావంతో ఈ దీక్ష చేయడం జరుగుతుందని ఎంపిపిఎస్ జాకరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ మహమూద్ పాషా ఓ ప్రకటనలో తెలియజేశారు. ఈ దీక్ష లో భాగంగా ప్రపంచంలోని ప్రతి జీవి, ప్రతి ప్రాణి నిరంతరం హెల్త్ తో ,వెల్త్ తో, ప్రాపర్ రిలేషన్స్ తో ,హ్యాపీగా జీవించాలి అనే సత్సంకల్పంతో 40 రోజులపాటు కేవలం ఫలాలను మాత్రమే ఆహారంగా స్వీకరిస్తూ దీక్షను చేయడం జరుగుతుందని ప్రకృతి ప్రేమికులు, ఫ్రుటేరియన్ , పాషా తెలియజేశారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యం

### ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి



**ఆళ్లపల్లి, నవంబర్ 4 (మనం న్యూస్)**: మండల పరిధిలోని అనంతోగు పంచాయతీ జిన్నాలగూడెం గ్రామంలో ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు అమలు అవుతున్న తీరును సంక్షేమ పథకాలను వివరిస్తూ ఇంటి ఇంటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే రేగ కాంతారావు గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అందించే పథకాలను మేనిఫెస్టో ను ప్రజలకు క్షుణంగా వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బి.అర్.ఎస ఉపాధ్యక్షుడు ఊకె భద్రం , పుసం ప్రసాద్ , పుసం రఘు , రమేష్ , పెనక రవి , సంతోష్ , లక్ష్మయ్య మరియు ఇతరులు పాల్గొన్నారు

## ప్రచారంలో దూసుకుపోతున్న ఎమ్మెల్యే అభ్యర్థి మెచ్చా నాగేశ్వరావు





**అన్నపురెడ్డిపల్లి , నవంబర్ 4 (మనం న్యూస్)**: అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మెచ్చ నాగేశ్వరావు ప్రచారంలో భాగంగాఅన్నపురెడ్డిపల్లి మండలంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి మేచ్చా నాగేశ్వరరావు ప్రచారంలో మాట్లాడుతూ..ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీలో ఉన్నానని ప్రజలు మరల ఎమ్మెల్యేగా గెలిపించి ఆశీర్వదించాలని ,బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరుతున్నాయని, రానున్న ఎన్నికల్లో కూడా మరలా ఎమ్మెల్యేగా గెలిపించి అశ్వరావుపేట నియోజకవర్గం ప్రజా సేవకు, అభివృద్ధికి కృషి చేస్తానని, గడిచిన ఐదేళ్ల కాలంలో అనేక అభివృద్ధి పనులు మండలానికి కేటాయించినట్లు మారుమూల గ్రామాల్లో సైతం సీసీ రోడ్లు నిర్మాణాలు జరిగాయని, అభివృద్ధి పనులు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు చూసి తనకు మరోసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వాలని మెచ్చా నాగేశ్వరావు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బోయినపల్లి సుధాకర్ రావు, ఉపాధ్యక్షుడు కొత్తూరు వెంకటేశ్వరరావు, ఎంపీపీ సున్నం లలిత, జడ్పిటిసి భారత లావణ్య రామ్, వైస్ ఎంపీపీ మామిళ్ళపల్లి రామరావు ,ఎంపిటిసీ కృష్ణారెడ్డి, జంగాల ఉమామహేశ్వరరావు, వీరబోయిన వెంకటేశ్వర్లు, చల్లా రాంబాబు, అచన్న రామకృష్ణ, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలతో ఎన్నికల వ్యయ పరిశీలకులు భేటి



**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 4 (మనంప్రతినిధి):** జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలతో ఎన్నికల వ్యయ పరిశీలకులు సంజీబ్ కుమార్ పాల్, అజయ్ లాల్ చంద్ శనివారం ఐడిఓసి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వ్యయ పరిశీలకులకు ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థుల యొక్క వ్యయాల లెక్కలు నమోదుకు సహాయ వ్యయ పరిశీలకులు, వీడియో సర్వేలెన్స్ టీములు, ఎన్నికల నియమావళి అమలుకు చేపట్టిన చర్యలను కలెక్టర్ వివరించారు. రాష్ట్ర శాసనసభ ఎన్నికలను పురస్కరించుకుని జిల్లాలోని ఐదు నియోజకవర్గాలు ఉన్నాయని, వాటిలో పినపాక, భద్రాచలంలకు అజయ్ లాల్ చంద్, కొత్తగూడెం, ఇల్లందు, అశ్వారావుపేట నియోజక వర్గాలకు సంజీబ్ కుమార్ పాల్ వ్యయ పరిశీలకులుగా ఎన్నికల సంఘం నియమించినట్లు చెప్పారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేసేందుకు కమిటీలను నియమించినట్లు చెప్పారు. అభ్యర్థులు, ఆయా పార్టీల ఎన్నికల వ్యయాన్ని లెక్కించేందుకు ఏర్పాటు చేసిన కమిటీలు ఇప్పటికే క్షేత్రస్థాయి నుండి అన్ని విధాలుగా పరిశీలన జరుపుతున్నట్లు చెప్పారు. సెన్సిటివ్ నియోజకవర్గాలైన ఇల్లందు, కొత్తగూడెం నియోజకవర్గాలలో అదనపు సహాయ వ్యయ పరిశీలకులను, వీడియో వ్యూయింగ్ టైములను ఏర్పాటు చేస్తామని చెప్పారు. జిల్లా సరిహద్దు లో చెక్ పోస్టులు ఏర్పాటు చేసి పటిష్ట పర్యవేక్షణ చేస్తున్నామని, వాహనాలను నిశిత పరిశీలన చేస్తూ నగదు, మద్యం, ఇతర వస్తువుల రవాణాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు.ఎఫ్.ఎస్.టీ, ఎస్.ఎస్.టీ బృందాలు నిరంతరం సోదాలు నిర్వహిస్తూ నగదును స్వాధీనం చేసుకుంటున్నాయని అన్నారు. నగదుకు సంబంధించి ఆధారాలు కలిగి ఉన్న వారికి గ్రీవెన్స్ కమిటీ ద్వారా పరిశీలన జరిపించి నగదును తిరిగి అందజేస్తున్నామని తెలిపారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనకు సంబంధించిన ఫిర్యాదులు స్వీకరించేందుకు వీలుగా సి.విజిల్, 1950 టోల్ ఫ్రీ నెంబర్ కు వచ్చిన ఫిర్యాదులు పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఫిర్యాదులు అందిన వెంటనే ఎఫ్.ఎస్.టీ, ఎస్.ఎస్.టీ బృందాలు తక్షణం స్పందించేలా చర్యలు తీసుకున్నామని, టీముల వాహనాలకు జీపీఆర్ఎస్ ఏర్పాటు చేసి కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షణ చేస్తున్నామని వివరించారు. అలాగే సరిహద్దున గల మహారాష్ట్ర నుండి మద్యం, ఇతర వస్తువులను జిల్లాకు అక్రమంగా తరలించకుండా సరిహద్దు ప్రాంతాల్లో నాలుగు చోట్ల అంతర్రాష్ట్ర చెక్ పోస్టులను ఏర్పాటు చేసి సి.సి కెమెరాల ద్వారా పర్యవేక్షిస్తున్నామని అన్నారు. ఎన్నికల వ్యయ పరిశీలకులు మాట్లాడుతూ ఓటర్లను ప్రలోభాలకు గురికాకుండా చేపట్టిన చర్యల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అవసరమైతే ఎక్కువ సంఖ్యలో నిఘా బృందాలను ఏర్పాటు చేయాలన్నారు. పోటీ చేయు అభ్యర్థులు ప్రత్యేకంగా ప్రారంభించిన బ్యాంకు ఖాతా నుండి చెల్లింపులు జరిగేలా చూడాలని చెప్పారు. బ్యాంకుల ద్వారా పెద్ద మొత్తంలో జరిగే లావాదేవీలతో పాటు యూ.పీ.ఐ ద్వారా జరిగే నగదు చెల్లింపులను సైతం నిశితంగా పరిశీలించాలని సూచించారు. ఎన్నికల్లో మద్యం, నగదు పంపిణీ జరుగకుండా కట్టుదిట్టంగా వ్యవహరించాలని, ఆర్టీసీ బస్సుల సైతం తనిఖీ చేయాలని సూచించారు. సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని తెలిపారు. ఈ సమావేశంలో పినపాక.రిటర్నింగ్ అధికారి ప్రతీక్ జైన్, వ్యయ నియంత్రణ నోడల్ అధికారులు వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర రెడ్డి, లైజన్ అధికారులు సంజీవ రావు, సీతారాం నాయక్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు దారా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం బీఎస్పీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన యెర్రా కామేష్



**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 4 (మనంప్రతినిధి):** కొత్తగూడెం నియోజకవర్గ బీఎస్పీ పార్టీ అసెంబ్లీ అభ్యర్థిగా ప్రముఖ న్యాయవాది యెర్రా కామేష్ శనివారం నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి ఆర్డీఓ శిరీష కి సమర్పించారు.కొత్తగూడెం నియోజకవర్గం జనరల్ స్థానం అయినప్పటికీ దళిత సామాజిక వర్గానికి చెందిన కామేష్ వైపుకే అధిష్టానం మొగ్గు చూపిందని,స్థానిక సమస్యలపై అధికార పార్టీ బీఆర్ఎస్ చేస్తున్న అవినీతి,అక్రమాలు, దౌర్జన్యాలపై నిరంతరం గళం వినిపిస్తూ పోరాటాలు చేస్తున్నందుకుగాను రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ తొలి జాబితాలోనే టికెట్ ప్రకటించారని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల షెడ్యూలు ప్రకటించడంతో పాటు శుక్రవారం నుంచి అభ్యర్థుల నుంచి నామినేషన్ పత్రాలు స్వీకరిస్తున్న విషయం విధితమే.దీంతో శనివారం మొదటి సెట్ నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి సమర్పించారు.అనంతరం కామేష్ మాట్లాడుతూ ప్రజల,ప్రజా సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్నానని అన్నారు.రాజకీయాలలో విశ్వసనీయత విధేయత కలిగిన తనకు ప్రజల మద్దతు ఉందని స్పష్టం చేశారు.ఎవరెన్ని కుయుక్తులు పన్నినా కొత్తగూడెం నియోజకవర్గంలో బీఎస్పి గెలుపును ఆపలేరని అది ప్రజా విజయమని తెలిపారు.ఈకార్యక్రమంలో సాయి, జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్ రావు,అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవికుమార్,న్యాయవాది అంబటి రమేష్, గుడివాడ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పినపాకలో విస్తృతంగా కాంగ్రెస్ ప్రచారం



**పినపాక, నవంబర్ 03(మనం న్యూస్) :** పినపాక మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ గడప గడపకు కార్యక్రమాన్ని మండల అధ్యక్షుడు గొడిశాల రామనాథం ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలతో గడప గడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో పెట్టిన ఆరు పథకాలు.1. మహాలక్ష్మి మహిళలకు ప్రతినెల 2500 రూపాయలు2. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్..3. ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం.4. రైతు భరోసా ప్రతి సంవత్సరం 15 వేల రూపాయలు 5. వ్యవసాయ కూలీలకు 12000 రూపాయలు వరి పంటకు 500 బోనస్,6. యువ వికాసం విద్యార్థులకు 5 లక్షల విద్యా భరోసా కార్డు ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్, వృద్ధులకు చేయూత ఇవ్వడానికి ప్రతినెల 4000 రూపాయలు 10 లక్షల ఆరోగ్యశ్రీ బీమా, గృహ జ్యోతి ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కల్పించనుంది, ఇండ్లు లేనివారికి ఇందిరమ్మ ఇండ్లు ఇంటి స్థలం ఐదు లక్షలు ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం ఇవ్వబడుతుంది ని కాంగ్రెస్ పార్టీ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు బుల్లి రెడ్డి, కస్తూరి లింగయ్య, గొట్టేముక్కల స్వతంత్ర రెడ్డి, గట్ట రెడ్డి, ఉడుముల రవి, యాకుబ్ పాషా, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు కోడి రెక్కల సాయికుమార్, పినపాక యువత బోడ తిరుపతి, వేణు, అరవింద్, ప్రశాంత్, వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ ప్రభుత్వ ఉద్యోగి హక్కు

**తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ రాష్ట్ర కార్యదర్శి బి రాజు**



**మణుగూరు, నవంబర్ 4 (మనం న్యూస్) :**

పాత పెన్షన్ ప్రభుత్వ ఉద్యోగి హక్కు అని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి బి రాజు 4 అక్టోబర్ 2023న టీఎస్ యుటిఎఫ్ మణుగూరు మండల అధ్యక్షులు షేక్ మీరా హుస్సేన్ అధ్యక్షతన జరిగిన పాఠశాలల సందర్శన కార్యక్రమంలో మణుగూరు గర్ల్స్ ఉన్నత పాఠశాలలో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఉద్యోగికి పెన్షన్ చెల్లించుట అనేది ప్రభుత్వాల యొక్క సామాజిక బాధ్యత అన్నారు. కొత్త పెన్షన్ విధానం వలన ఉద్యోగి రిటైర్మెంట్ తరువాత ఉద్యోగుల కుటుంబాలు వీధిన పడుతున్నాయని, కొత్త పెన్షన్ వలన ప్రభుత్వ ఉద్యోగులు అభద్రతాభావంతో ఉన్నారని తెలియజేశారు. మండలంలోని వివిధ పాఠశాలలను సందర్శించి అక్కడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నవంబర్ మూడవ తేదీన ఎస్ టి ఎఫ్ ఐ ఆధ్వర్యంలో ఢిల్లీలో చలో పార్లమెంటు నిర్వహించామని తెలియజేశారు. కొత్త పెన్షన్ పై ప్రభుత్వ ఉద్యోగుల నిరసనను తెలియజేశామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు షేక్ మీరా హుస్సేన్ మండల ప్రధాన కార్యదర్శి కారం సీతారామయ్య, జిల్లా కార్యదర్శి బి రాము, సంఘ సభ్యులు పూజిత, ఇంద్రసేనారెడ్డి, పినపాక మండల ప్రధాన కార్యదర్శి బి భాస్కరరావు మణుగూరుబాలికల ఉన్నత పాఠశాల హెచ్ఎం స్వర్ణ జ్యోతి తదితరులు పాల్గొన్నారు .

## మార్పు కోసం ఒక అవకాశం ఇవ్వండి

– ప్రచారం ప్రారంభించిన కొత్తగూడెం స్వతంత్ర ఇమంది ఉదయ్ కుమార్



**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 4 (మనంప్రతినిధి):** ఓటుకు నోటు అనే సాంప్రదాయం మారాలని ప్రశ్నించే తత్వం పెరగాలని మార్పు కోసం నేను సిద్ధంగా ఉన్నాను ఎమ్మెల్యేగా ఒక అవకాశం ఇవ్వాలంటే ప్రచారాన్ని ప్రారంభించారు కొత్తగూడెం నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి ఇమంది ఉదయ్ కుమార్. శనివారం రామవరం లోని ప్రశాంత్ నగర్ ఏరియాలో ప్రతి ఇంటికి తిరుగుతూ కరపత్రాలను పంచుతూ సతీమణి కృష్ణవేణితో కలిసి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో ప్రతి గడప గడపలో ఉన్న మహిళలను చిన్న పెద్దలను పలకరిస్తూ 3000 కోట్ల అభివృద్ధిపై మాట్లాడుతూ ప్రచారం నిర్వహించారు. ఇన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టినా గాని కొత్తగూడెంలో సమస్యలు పూర్తికాలేదాటే అభివృద్ధి ఏ లెక్కన జరిగిందో అర్థం చేసుకోవాలని మాట్లాడారు. ప్రచారాన్ని పెద్ద ఎత్తున ఆదరిస్తున్న జనం స్థానిక సమస్యలపై మాట్లాడుతూ మంచినీటి పంపులు సమయానికి రావడం లేదని వీధి దీపాలు వెలగడం లేదని కుక్కలు కోతుల బెడద ఎక్కువగా ఉందని ప్రజాప్రతినిధులు ఎవరు పట్టించుకోలేదని సమస్యలను రేపు వచ్చే వారైనా పరిష్కరించాలని ఆకాంక్షించారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఇమంది గణేష్, రామకృష్ణ, దశరధరాజువా. సమ్మక్క తాటి వెంకటేశ్వర్లు అశోక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ పాలనలో అన్ని వర్గాలకు మంచి జరిగింది, జరుగుతున్నది : ఎంపీ రవిచంద్ర

### కొత్తగూడెం 'ప్రజా ఆశీర్వాద సభ'కు కుటుంబ సభ్యులతో రావాలని పిలుపు




**పాల్వంచ, నవంబర్ 4(మనం న్యూస్):** మహానేత కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు మంచి జరిగిందని, జరుగుతున్నదని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కి గిరిజనులు, ఆదివాసీలంటే ప్రత్యేక గౌరవాభిమానాలున్నాయని, అత్యంత ఖరీదైన బంజారాహిల్స్ ప్రాంతంలో సేవాలాల్ మహారాజ్ పేరుతో గిరిజనులకు, కొమురం భీం పేరిట ఆదివాసీలకు ప్రభుత్వ ఖర్చుతో భవనాలు కట్టించిన విషయాన్ని గుర్తు చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ బంజారా భవన్ లో శనివారం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎంపీ రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బంజారా సంఘం, బీఆర్ఎస్ నాయకులు భూక్యా చందూనాయక్(చంద్రశేఖర్)అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీ వద్దిరాజు మాట్లాడుతూ, సేవాలాల్ మహారాజ్ జయంతోత్సవాలకు,తీజ్ పండుగలకు తాను హాజరవుతుంటానని చెప్పారు. గిరిజన తండాలు, ఆదివాసీ గూడేలను గ్రామ పంచాయతీలను చేసి నిధులను సమకూర్చుతూ అభివృద్ధి చేసిన, చేస్తున్న మహానేత కేసీఆర్ అని ఆ య ్ ) న ్ కొనియాడారు.ఈనెల ఐదవ తేదీన (రేపు ఆదివారం) కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ప్రకాశం స్టేడియంలో జరిగే బీఆర్ఎస్ 'ప్రజా ఆశీర్వాద సభ'కు కుటుంబ సభ్యులతో కలిసి పెద్ద సంఖ్యలో తరలివచ్చి దిగ్విజయం చేయాల్సిందిగా ఎంపీ రవిచంద్ర కోరారు.మిత్రుడు చందూనాయక్ తన దృష్టికి తెచ్చిన అంశాలను వీలయితే రేపు జరిగే సభలో ముఖ్యమంత్రి కేసీఆర్‌కి వివరించి పరిష్కారం చూపుతానని ఎంపీ రవిచంద్ర హామీనిచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్రకు పూలమాల వేసి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో హరిచంద్ర నాయక్,కొర్ర రాములు, అజ్మీరా బాబునాయక్,బాదావత్ శాంతి, అజ్మీరా హీరాలాల్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆత్మీయ విందులో ఎంపీ రవిచంద్ర అందరితో కలిసి భోజనం చేశారు.

## పాయం గెలుపు కోసం కాంగ్రెస్ గడప గడపకూ ప్రచారం



**బూర్గంపహాడ్, నవంబర్ 4 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల పరిధిలోని అంజనాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు గెలుపు కోరుతూ గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ ల గురించి వివరించారు. ముఖ్యంగా మహిళలకు ప్రతినెల 2500 రూపాయలు మీ ఖాతాలో జమ చేయబడుతుందనీ, ప్రతి మహిళకి అదేవిధంగా గ్యాస్ 500 రూపాయలకే అందించనున్నదని, మహిళలందరికీ కూడా ఉచితంగా ఆర్టీసీ బస్సు ప్రయాణం, రైతు భరోసా పేరు మీద రైతులకి15,000 కవులు రైతులకు 12,000రూపాయలు, అలాగే 200 యూనిట్లు వరకు ఉచితంగా కరెంటు, ఇండ్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు ప్రతి కుటుంబానికి 5 లక్షల రూపాయలు, విద్యా భరోసా కార్డు మీద చదువుకునే పిల్లలకు విద్యా భరోసా పథకంలో ఐదు లక్షల రూపాయలు అందజేస్తారని ప్రజలకు తెలియపరుస్తూ కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకే మీ అమూల్యమైన ఓటును వేసి గెలిపించాల్సింది ప్రజలకు తెలియపరచడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు యువకులు, మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు

## ప్రజల కోసం ప్రాణాలర్పించిన ఎర్రజెండా ముద్దుబిడ్డలు



**ఇల్లందు నవంబర్ 04 (మనం న్యూస్)** ఇల్లందుసిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఇల్లందు సుభాష్ నగర్ లో అమరుడు కామ్రేడ్ బొర్రా వీరస్వామి స్థూపం వద్ద జెండా ఎగరవేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మోకాళ్ళ రమేష్ మాట్లాడుతూభూమి కోసం భుక్తి కోసం ప్రజలపై సాగుతున్న పీడన నుండి విముక్తి కోసం గత 40 ఏళ్లుగా పోరాటంలో అనేకమంది భారతమాత పుత్రులు అమరులయ్యారని వారందరూ కలలుగన్న శ్రామిక రాజ్యం కోసం పోరాడాల్సిన అవసరం ఉందని, ప్రజల కోసం తమ ప్రాణాలను బలి ఇచ్చి ఎర్రజెండాను మరింత ఎరుపెక్కించి ప్రజలలో చైతన్యం రగిలించిన అమరులకు విప్లవ జోహార్లు అర్పిస్తున్నట్లు ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మోకాళ్ళ రమేష్ పేర్కొన్నారు.అమరుల ఆశయాల సాధన కోసం ముందుకు సాగాలని వారుపిలుపునిచ్చారు.భారతదేశంలో దున్నేవాడికే భూమి కావాలని దొరలు భూస్వాములకు వ్యతిరేకంగా దోపిడి వర్గాలకు వ్యతిరేకంగా 1969 లో సిపిఐ(ఎమ్.ఎల్) ఏర్పడిందని సాయుధ పోరాటం ద్వారా ప్రజారాజ్యాన్ని సాధించాలన్న ఆశయ సాధనలో కామ్రేడ్స్ చంద్ర పుల్లారెడ్డి,పోట్ల రామ నరసయ్య ,దేవులపల్లి వెంకటేశ్వరరావు సత్యనారాయణ సింగ్, శ్రీపాద శ్రీహరి జంపాల ప్రసాద్, నీలం రామచంద్రయ్య మొదలు కామ్రేడ్స్ దొరన్న,బాటన్న, సురేష్,లింగన్న,కాచినపల్లి అమరులు, బొర్రా వీరస్వామి,నిన్నటి పాషన్న వరకు వందలాదిమంది విప్లవ నాయకులుకార్యకర్తలు,ఉద్యమంలో అమరులయ్యారని ఆయన వివరించారు.నేడుకేంద్రంలో,రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిజెపి,బిఆర్ఎస్ లు ఆదివాసి ప్రజలకు మనుగడ లేకుండా అడవుల నుండి తరిమివేసే విధానాలనుకొనసాగిస్తున్నాయని,దేశ ప్రజలను వారి సంపదలతో స్థాపించిన పరిశ్రమలను కార్పొరేట్ సంస్థలకు కారు చౌకగా అమ్మి వేస్తున్నారని విమర్శించారు.ప్రజా వ్యతిరేక పాలకవర్గాలు,దోపిడి వర్గాల పీడనలకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందని ఆయన గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో జే సీతారామ య్య,ఎండి.రాసుద్దీన్, బిఎన్ కాంతారావు,కొండపల్లి శ్రీనివాస్, రావూరి ఉమా,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు బిఆర్ఎస్ ప్రభుత్వం పథకాలు



**నేలకొండపల్లి, అక్టోబర్ 4 (మనం న్యూస్) :** నేలకొండపల్లి మండల పరిధిలోని సదాశివపురం గ్రామపంచాయతీ పరిధిలో కందాల ఉపేందర్రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ కందాల దీపిక గడప గడపకు టిఆర్ఎస్ ప్రభుత్వ పథకాలను ప్రవేశ పెడుతూ వాటి గురించి తెలియజేశారు .రానున్న ఎన్నికల్లో మా నాన్నరైన ఉపేందర్ రెడ్డి అధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. ప్రస్తుత శాసనసభ సభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి మీకు నిత్యం అందుబాటులో ఉంటారని ,ఏ ఆపద వచ్చిన కందాల ఉపేందర్ రెడ్డి ఆదుకుంటారని ఆమె కోరారు. మా నాన్నగారైన కందాల ఉపేందర్ రెడ్డి ని అధిక మెజార్టీతో గెలిపించాలని సదాశివ పురం గ్రామపంచాయతీ సర్పంచ్ యాతాకుల లక్ష్మి ఆధ్వర్యంలో గడపగడపకు ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు గ్రామంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ ద్వారానే ఉప కులాల అభ్యున్నతి సాధ్యం..

### ..11విశ్వరూప మహాసభ జయప్రదం చేయండి.. .. పాల్వంచ లో పోస్టర్ ఆవిష్కరణ



**పాల్వంచ, నవంబర్ 4(మనం న్యూస్):** ఎస్సీ వర్గీకరణ ద్వారానే మాదిగ, ఉపకులాల అభివృద్ధి సాధ్యమని కొత్తగూడెం నియోజక వర్గ ఇంచార్జి వంగూరి ఆనందరావు మాదిగ, ఉమ్మడి ఖమ్మం జిల్లా గౌరవాధ్యక్షులు కొత్తపల్లి సోమయ్య లు అన్నారు. శనివారం పట్టణ పరిధి గాంధీనగర్ లో ఆ సంఘ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఈ నెల 11న హైదరాబాద్ పేరెడ్ గ్రౌండ్ లో మాదిగ ఉపకులాల విశ్వరూప మహాసభ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రిజర్వేషన్ ఫలాలను జనాభా ప్రాతిపదికన ఎస్సీలోని అన్నికులాలకు పంచాలన్నదే ఎంఆర్పిఎస్ లక్ష్యం అన్నారు. మహాసభ కు ప్రధాని మోడీ, ఎంఆర్పిఎస్ వ్యవస్థపాక అధ్యక్షులు మందా కృష్ణ మాదిగలు హాజరు కానున్నారని పేర్కొన్నారు. కొత్తగూడెం నియోజక వ్యాప్తంగా అధిక సంఖ్యలో మాదిగ, ఉపకులాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని, విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు మిరియాల వెంకటేశ్వర్లు, వంగూరి రామ్మూర్తి, కేసుపాక నాగరాజు, కట్కూరి శేఖర్ బాబు, కొత్తపల్లి శ్రీను, గంగపురి శ్రీను, కేసుపాక నగేష్, కొత్తపల్లి రవి కుమార్, జరుపుల రాధ, మారెపోగు రాధ, శకుంతల పాల్గొన్నారు.

## మధిర లో రెండవ రోజు రెండు నామినేషన్లు దాఖలు





**మధిర, నవంబర్4(మనం న్యూస్):**

తెలంగాణ వ్యాప్తంగా జరగబోయే అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ శుక్రవారం ప్రారంభంకాగ, మధిర నియోజకవర్గ అసెంబ్లీ స్థానానికి మొదటిరోజు ఎలాంటి నామినేషన్లు నమోదు కాలేదు. రెండవ రోజు అనగా శనివారం నాడు స్వతంత్ర అభ్యర్థిగా బీ ఆర్ఎస్ తిరుగుబాటు అభ్యర్థి, తెలంగాణ ఉద్యమకారుడు బొమ్మల రామ్మూర్తి మరియు పిరమిడ్ పార్టీ అభ్యర్థి బలవంతపు కళ్యాణ్ నామినేషన్లను ఎన్నికల రిట్నర్నింగ్ అధికారి గణేష్ స్వీకరించారు.

# మున్నూరు కాపు కులస్తులు ఆర్థికంగా రాజకీయంగా బలోపేతం కావాలి

## నియోజకవర్గస్థాయిలో మున్నూరు కాపు కళ్యాణ మండపాలు ఏర్పాటు చేయాలి

### .. మున్నూరుకాపు కార్పొరేషన్ కు సహకరించే వారికే మద్దతు...



**ఇల్లందు, నవంబర్ 04 (మనం న్యూస్):** ఇల్లందు కరెంట్ ఆఫీస్ లోని పింగళి హోండా షోరూమ్ నందు శనివారం మున్నూరుకాపు సంఘ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘ రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్యపటేల్,పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మున్నూరుకాపు కార్పొరేషన్ కు సహకరించే వారికే రానున్న ఎన్నికల్లో మున్నూరుకాపు సంఘ మద్దతు ఉంటుందని మున్నూరుకాపు సంఘ రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య పటేల్ స్పష్టం చేశారు. మున్నూరుకాపు కులస్థులు, రాజకీయంగా, ఆర్థికంగా బలోపేతం కావాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో మున్నూరుకాపు కులస్తులు ఏ పార్టీ నుంచి పోటీ చేసిన వారిని గెలిపించాలని కుల సంఘ సభ్యులకు పిలుపునిచ్చారు. రాజకీయ పార్టీలు మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు కొరకు రాష్ట్ర వ్యాప్త మున్నూరు కాపు కుల సంఘ సభ్యులు సంఘటితం అయితేనే కార్పొరేషన్ ఏర్పాటు చేయబడుతుందని వివరించారు. తెలంగాణ ప్రభుత్వం మున్నూరుకాపు భవనం కొరకు కొకపేటలో 5 ఎకరాల స్థలం ఇవ్వడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మెరిట్ కలిగిన విద్యార్థులకు స్కాలర్ షిప్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇల్లందు నియోజకవర్గ, గ్రామాల కమిటీలను పూర్తి చేయాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా మున్నూరుకాపు కులస్తులు ఐక్యమత్యంగా ఉన్నారన్నారు. ఎన్నికల్లో మున్నూరుకాపులకు ఎమ్మెల్యే టికెట్లు ఇవ్వకుండా అణిచివేతకు గురవుతున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో మహిళా, యూత్, సీనియర్ సిటిజన్, ఉద్యోగులు, డాక్టర్లు, అడ్వకేట్స్ కమిటీలను పూర్తి చేయనున్నట్లు పేర్కొన్నారు. మున్నూరుకాపు కులస్తులకు ఎలాంటి సమస్యలు ఉన్నాయో తెలిపి వాటి పరిష్కారిస్తామని హామీ ఇస్తారో స్పష్టం చేశాకే మదత్తు ఇవ్వాలని కోరారు. మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటైతే ప్రతి నియోజకవర్గానికి నిధులు కేటాయించడం సాధ్యమవుతుందన్నారు. మున్నూరుకాపు కులస్థుల పిల్లలు ఉన్నత చదువుల కొరకు విదేశాలకు, ఐఏఎస్, ఐపిఎస్ శిక్షణ కొరకు ఆర్థికంగా సహకరించవచ్చని కోరారు. అనంతరం మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈసమావేశంలో మున్నూరు కాపు సంఘ రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్ రాజు, మున్నూరు కాపు సంఘ నాయకులు కోలా నర్సయ్య, కందుకూరి గణేష్, బండ్ల నకుల్, ఆది కోటేశ్వరరావు, ఇల్లందు నియోజకవర్గ, ఇల్లందు పట్టణ మున్నూరు కాపు సంఘ అధ్యక్షుడుపింగళి నరేష్ చంద్ర, మున్నూరు కాపు కులస్తులు నాగేశ్వరరావు, కటకం పద్మావతి, రాజూరి మంజుల, కొక్కు సరిత, దిండిగల యాదిరెడ్డి, శేషు, పెద్దినేని రామకృష్ణ, రాజూరి వైశాక్, రాఘవరపు రాకేష్, కామిశెట్టి సైదులు, కామిశెట్టి దుర్గారావు, గూడ గోపాల్, పగడాల చందు, పెద్దినేని హరినాథ్ బాబు, పోతునూరి మాధవ్, మంద శంకరయ్య, వెన్నంపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందులో శనివారం రెండవ రోజు దాఖలైన నామినేషన్స్

## రెండవ నామినేషన్ నామినేషన్ దాఖలు చేసిన: ... కాంగ్రెస్ ఐ అభ్యర్థి భూక్యా మంగీలాల్ నాయక్




**ఇల్లందు నవంబర్ 04 (మనం న్యూస్) :**ఇల్లందు అసెంబ్లీ నియోజకవర్గంలో శనివారం దాఖలైన .. రెండవ. నామినేషన్, కాంగ్రెస్ ఐ పార్టీ అభ్యర్థి గా నామినేషన్ దాఖలు చేసిన భూక్య మంగీలాల్ నాయక్. తండ్రి మీట్యా నాయక్, తౌరియా నాయక్ తండ (నివాసి) గ్రామం. టేకులపల్లి మండలం. ఇల్లందు నియోజకవర్గం.

# రూ 30వేల విలువ గల వస్తువులు చోరీ

**పాల్వంచ, నవంబర్ 4(మనం న్యూస్):** మండల పరిధి పెద్దమ్మగుడి వద్ద గుర్తు తెలియని వ్యక్తులు రూ 30వేల విలువగల నగదు, బంగారు వస్తువులను అపహరించారు.ఆలస్యంగా అందిన సమాచారం మేరకు వివరాలిలా వున్నాయి. లక్ష్మీదేవిపల్లి మండలం దాసరి వాడకు చెందిన తంగాల సునీత, లక్ష్మీదేవిలు గత నెల 22న పెద్దమ్మగుడికి మొక్కులు చెల్లించుకునేందుకు వెళ్లారు. ధ్వజస్థంభం వద్ద పూజలు చేస్తుండగా.. గుర్తు తెలియని వ్యక్తులు పర్సులోని రూ 10వేల నగదు,10గ్రాముల బంగారు గొలుసు, విలువైన కార్డులు అపహరించారు. అప్పటి నుండి గాలించి, శనివారం గ్రామీణ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసారు. హెడ్ కానిస్టేబుల్ కృష్ణ కేసు నమోదు చేస్తున్నారు.

# ప్రతి ఒక్క పౌరుడు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలి

## ఓటర్ ప్రచార రథం ద్వారా అవగాహన



**మధిర, నవంబర్4(మనం న్యూస్):** మధిర సుందరయ్య నగర్ రామచంద్రపురం మధిర పట్టణంలో ఓటు హక్కు వినియోగంపై జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ ఆదేశాల మేరకు సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి పర్యవేక్షణలో మధిర నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జి గణేష్ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి టీం లీడర్మేడ ముత్తయ్య కళాబృందం మునగాల వెంకటరత్నం ,కొమ్ము రమేష్, బీరెల్లి రమణ ,బంక భద్రయ్య ఓటు ఉన్న ప్రతి ఒక్కరూ నవంబర్ 30న ఓటు హక్కు వినియోగించుకోవాలని నీతిగా నిజాయితీగా ఓటు వేయాలని డబ్బులు మద్యం ఇస్తున్నటి సమాచారం అందజేసి. విజిల్ యాప్ ఉపయోగించాలని కళాకారులు నాటికలు పాటలు కళా ప్రదర్శన ద్వారా ఓటర్లకు అర్థమయ్యే రీతిలో అవగాహన చేయటం జరుగుతుంది. ఈ కార్యక్రమం శనివారం నుంచి 13వ తేదీ వరకు మదిర నియోజకవర్గంలో ముదిగొండ, చింతకాని, బోనకల్లు మధిర ,ఎర్రుపాలెం మండలాలలో ఈ యొక్క కళాజాత విస్తృత ప్రచారం చేస్తున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మరియు సిబ్బంది పోలీస్ శాఖ వారు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, బిఎల్వోస్ ,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కోరట్లగూడెం గ్రామానికి చెందిన 5 కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరిక



**నేలకొండపల్లి, నవంబర్ 4 (మనం న్యూస్):** నేలకొండపల్లి పట్టణంలోని సీతారామ ఫంక్షన్ హాల్ నందు కోరట్లగూడెం గ్రామానికి చెందిన గుండా సురేష్, ఊటుకూరి మధు, తదితరులు 5 కుటుంబాలు మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు. వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, గ్రామ అధ్యక్షుడు కొత్తపల్లి సుబ్బారావు , మార్తి కోటి. సంకరపు భూచక్రవర్తి, గరిడేపల్లి నాగరాజు, కనతాల హనుమంతరావు, వెలిశాల నాగేశ్వరరావు, గుండా చంద్రశేఖర రావు, కోరట్ల గూడెం గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ అధ్వర్యంలో గడపగడపకు కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలపై ప్రచారం



**ఖమ్మం, నవంబర్ 4(మనం న్యూస్):** తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ స్టీరింగ్ కమిటీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ కెవి కృష్ణారావు నాయకత్వంలో తెలంగాణలో సామాజిక న్యాయం కోసం ఖమ్మం అభివృద్ధి ప్రదాత కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ శనివారం రాపర్తి నగర్ కాలనీ, వివేకానంద కాలనీలలో గడపగడపకు ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల కరపత్రాన్ని పంచుతో వాటి గురించి డివిజన్లోని అందరికీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల జిల్లా కన్వీనర్ బచ్చాల పద్మాచారి, ఉద్యమకారులు: షేక్ మస్తాన్,బట్టు రాజేందర్,దాసరి శ్రీనివాస్, సాయి, ప్రణయ్, కామ ప్రభకర్,ఐ. నరసింహారావు తదితులున్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్యాస్ సిలిండర్ 500కి అందజేస్తాం

## ... మల్లు భట్టి విక్రమార్క తనయుడు మల్లు సూర్య



**మధిర,నవంబర్4 (మనం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మధిర పట్టణంలో రామాలయం రోడ్ నందు మల్లు భట్టి విక్రమార్క తనయుడు మల్లు సూర్య విక్రమాదిత్య శనివారం ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో 6 గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలి అభ్యర్థించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే గ్యాస్ సిలిండర్ను 500 రూపాయలకే అందిస్తామని. ఇల్లు లేని వారికి ఐదు లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామన్నారు.. 200 యూనిట్ల వరకు గృహ అవసరాలకు ఉచిత కరెంటు కాంగ్రెస్ పార్టీ అందిస్తుంది అన్నారు.. కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చిన వెంటనే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నట్లు తెలియజేశారు. పేదల పార్టీ కాంగ్రెస్ పార్టీ అని మల్లు భట్టి విక్రమార్క ఎన్నికల గుర్తు హస్తం గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారుఈ కార్యక్రమంలో మధిర పట్టణంలోని కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం అన్నదానం



**మధిర,నవంబర్4(మనం న్యూస్):**మధిర పట్టణం లోని శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు ప్రతి శనివారం అ న్న గోవిందం జరుగును.ఈ అన్న గోవిందంలో భాగంగా అన్నదాతలు చలువాది నాగేశ్వరరావు ధర్మపత్ని చంద్రావతి, కీర్తిశేషులు కాలం శశిరేఖ జ్ఞాపకార్థం వారి భర్త కాలం వీరభద్రం వారి ఆర్థిక సాయంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని నిర్వాహకులు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో కపిలవాయి జగన్మోహన్రావు, వేముల ఆంజనేయులు,వెచ్చ శ్రీనివాసరావు, తదితరులు మరియు కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు వినియోగించుకోవడంలో యువత సత్తా చాటాలి

**మరిపెడ,మహబూబాబాద్, నవంబర్ 4(మనం ప్రతినిధి):** ఓటు హక్కు పొందటంలో చూపిస్తున్న ఆసక్తి ఉత్సాహాన్ని ఓటు వేయడంలో కూడా చూపించి యువత సత్తా చాటాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక పిలుపునిచ్చారు.శనివారం భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపడుతున్న స్వీప్ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ స్వీప్ నోడల్ అధికారి ఆధ్వర్యంలో ఓటర్ చైతన్య అవగాహన కార్యక్రమాల్లో భాగంగా వివిధ కళాశాల ల విద్యార్థులతో భారీ ఎత్తున ర్యాలీని జిల్లా ఎన్నికల అధికారి శశాంక పచ్చజెండా ఊపి ప్రారంభించారు.మరిపెడ మున్సిపల్ పరిధిలోని ఎంపీడీవో కార్యాలయం నుండి కార్గిల్ సెంటర్ వరకు భారీ ఎత్తున చేపట్టిన ర్యాలీలో అంగనవాడి ఉద్యోగులు ఆశ కార్యకర్తలు వైద్య సిబ్బంది ఏఎన్ఎంలు పాల్గొనగా ప్రజల్లో చైతన్యం పెరిగింది.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ మాట్లాడుతూ... బావి భారత పౌరులని ఉజ్వల భవిష్యత్తు కు ప్రతీకలని ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకుని 100% ఓటు వేసి యువత సత్తా చాటాలని యువతి యువకులకు ఉద్బోదన చేశారు.ఎన్నికల ఆదేశాల మేరకు 1 శాతంగా ఉన్న యువత ఓటర్ నమోదును నాలుగు శాతం పెంచడం జరిగిందన్నారు.నవంబర్ 30వ తేదీ ఉదయం 7 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తున్నందున యువత ఎన్ని కార్యక్రమాలు ఉన్నా వాయిదా వేసుకోవాలని నిరాశ నిర్లక్ష్యం నిర్లిత్తత విడనాడాలని దేశ భవిష్యత్తు యువత చేతిలో ఉందనేది మరిచిపోరాదన్నారు ఓటు వేయడం యువత బాధ్యతగా గుర్తించి తప్పనిసరిగా వినియోగించు కోవాలన్నారు తద్వారా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించిన వారవుతారన్నారు.ఓటర్లు ప్రలోభాలకు గురికాకుండా తోటి వారిని యువత అవగాహన పరచాలన్నారు ఓటరు జాబితా పై అధికారులు పలు కార్యక్రమాలు నిర్వహించారన్నారు.ఎలక్షన్ లిట్రసి క్లబ్స్, చునావ్ పాఠశాల కార్యక్రమాల నిర్వహణ కాకుండా తెలంగాణ సాంస్కృతిక సారధులచే గ్రామ గ్రామాన ప్రచార కార్యక్రమాలు చేపట్టామన్నారు.భారత ఎన్నికల సంఘం 21 సంవత్సరం ఓటు హక్కు ఉన్న కాల పరిమితిని 18 సంవత్సరముల కు తగ్గించడం యువతకు చక్కని అవకాశం లభించిందన్నారు. ప్రజాస్వామ్యంలో యువత భాగస్వామ్యం కనుల ముందు కనిపిస్తుందన్నారు అర్హులైన వారందరూ ఓటు హక్కు పొందటమే కాకుండా వినియోగించుకొని దేశ భవిష్యత్తును కాపాడాలన్నారు భావి భారత పౌరులుగా సత్తా చాటాలన్నారు.అనంతరం ర్యాలీలో పాల్గొని యువతకు ఉత్తేజాన్ని ఇచ్చారు. యువతీ యువకులు ఉద్యోగులు సిబ్బంది భారీ ఎత్తున పాల్గొని ప్లకార్డ్స్ ఫ్లెక్సీలతో నినాదాలు చేస్తూ పట్టణ ప్రజలను ఆలోచింపజేశారు.అనంతరం ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల పై రూపొందించిన ఫ్లెక్సీల ప్రచారాన్ని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ తో ప్రారంభింపజేశారు.ప్రతి ఒక్కరు ఓటు వినియోగించుకోవాలని ఫోటోతో ప్రచారం చేశారు.ఈ ఎన్నికల స్వీప్ ప్రచార కార్యక్రమంలో డి.ఎస్.పి వెంకటేశ్వర బాబు ఎంపీడీవో ధన్సింగ్ మున్సిపల్ కమిషనర్ రాజు స్వీప్ నోడల్ అధికారి తాసిల్దార్ నరేష్ సిబ్బంది యువతీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## డోర్నకల్ లో బీజేపీ గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### –బీజేపీ జిల్లా అధ్యక్షుడు వద్దిరాజు రామచంద్రరావు



**దంతాలపల్లి, నవంబర్ 04 (మనంన్యూస్):** మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన దంతాలపల్లి మండల పోలింగ్ బూత్ కార్యకర్తల స్థాయి కార్యకర్త ల సమావేశంలో మానుకోట జిల్లా అధ్యక్షులు వద్దిరాజు రామచంద్ర రావు మాట్లాడుతూ డోర్నకల్ నియోజకవర్గం పై కాషాయ జెండా ఎగరవేయడం ఖాయం అన్నారు. రెడ్యా నాయక్ అభివృద్ధి అంతా అవినీతిమయమే అన్నారు. డోర్నకల్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి భూక్య సంగీత భారీ మెజారిటీతో గెలవడం ఖాయం అన్నారు. పోలింగ్ బూత్ స్థాయి కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి భారతీయ జనతా పార్టీని డోర్నకల్ నియోజకవర్గంలో అధికారంలోకి తీసుకురావాలని కార్యకర్తలను కోరారు ఈ సమావేశంలో బిజెపి మానుకోట జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్ డోర్నకల్ నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ తాడ పూర్ణచందర్ రెడ్డి దంతాలపల్లి మండల ప్రధాన కార్యదర్శి దాసరి మురళి, దళిత మోర్చా మండల అధ్యక్షులు తూర్పాటి శేఖర్, కురవి మండల అధ్యక్షులు బుడిగ బద్రసేన గౌడ్ , జిల్లా నరేందర్, ప్రశాంత్ గుణదం పెంటయ్య తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

### కౌన్సిలర్ భూసాని రాము



**తొర్రూర్, నవంబర్ 4 (మనం న్యూస్):**ఇంటింటి ప్రచారంలో భాగంగా శనివారం నాడు కౌన్సిలర్ భూసాని రాము ఆధ్వర్యంలో గడపగడపకు కాంగ్రెస్ అనే నినాదంతో ప్రచారం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గాండ్ల సంజీవ వెంకటాచారి రామ్మూర్తి అల్వాల సోమయ్య జంజరాల మనోహర్ ముద్దం మహబూబ్ రెడ్డి తాళ్లపల్లి బిక్షం గట్టు కొమురయ్య యాకయ్య పాల్గొన్నారు

## పాలకుర్తి కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు



**తొర్రూరు, నవంబర్ 4 (మనం న్యూస్):** పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు మండలం అమ్మపురం గ్రామంకు చెందిన ముద్దం మహబూబ్ రెడ్డి మాజీ సిపిఐ పాలకుర్తి నియోజకవర్గ కార్యదర్శి , కోటగిరి సంతోష్ వార్డ్ మెంబర్, గూడెల్లి సైదులు వార్డ్ మెంబర్, దాసరి పులిందర్ రెడ్డి, అలెటి రమేష్ , జనగం బిక్షపతి, బానోత్ నరసింహ, బిఆర్ఎస్ , సిపిఐ కార్యకర్తలు బిఆర్ఎస్, సిపిఐ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## మంత్రి ఎర్రబెల్లి నామినేషన్ ఖర్చులకు మాజీ సర్పంచ్ దంపతులు విరాళం



**తొర్రూరు, నవంబర్ 4(మనం న్యూస్):** పాలకుర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నామినేషన్ ఖర్చుల నిమిత్తం తొర్రూరు మండలం మడిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ సాయిలు – మాధవి దంపతులు రూ.10 వేల రూపాయలను విరాళంగా అందజేశారు. శనివారం వారు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుని కలిసి ఆ మొత్తాన్ని అందచేశారు. అలాగే మంత్రికి తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి వారిని సన్మానించి, వారికి ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన సీపీఐ నాయకులు



**తొర్రూరు, నవంబర్ 4 (మనం న్యూస్):** తొర్రూరు మండలంలోని అమ్మాపురం గ్రామానికి చెందిన సీపీఐ మాజీ పాలకుర్తి నియోజకవర్గ కార్యదర్శి ముద్దం మహబూబ్ రెడ్డి ఆధ్వర్యంలో సీపీఐ, బీఆర్ఎస్ పార్టీల నుండి సుమారు 60 మంది నాయకులు, కార్యకర్తలు శనివారం పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ...పాలకుర్తిలో ఎర్రబెల్లి దయాకర్ రావు అరాచక పాలనను తరిమికొట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, రానున్న ఎన్నికల్లో పాలకుర్తిలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రవేశపెట్టబోయే ఆరు గ్యారెంటీ హామీల కార్డులను ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలని సూచించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు సంయుక్తంగా మాట్లాడుతూ...ఝాన్సీ యశస్విని రెడ్డి నాయకత్వంలో పాలకుర్తిలో అభివృద్ధి సాధ్యమని, కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కలిసికట్టుగా పని చేస్తామని ముక్తకంఠంతో తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో అమ్మాపురం 12వ వార్డు సభ్యుడు కోటగిరి సంతోష్ గౌడ్, 3వ వార్డు సభ్యుడు గూడెల్లి సైదులు, దాసరి పులిందర్ రెడ్డి, భానోత్ నరసింహ, జనగం బిక్షపతి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, తొర్రూరు మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, అమ్మాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జూలూరి జగన్, సీనియర్ నాయకులు కాందాడి అచ్చిరెడ్డి, ఏనుగంటి సత్యనారాయణ, గూడెల్లి సోమ నరసయ్య తదితరులు ఉన్నారు.

## నామినేషన్ల ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి : కలెక్టర్




**మరిపెడ నవంబర్ 4( మనం న్యూస్):** నామినేషన్ల ప్రక్రియ అవగాహనతో చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక ఆదేశించారు.శనివారం డోర్నకల్ నియోజకవర్గం రెండవ రోజు నామినేషన్ ల ప్రక్రియ పరిశీలించేందుకు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ మరిపెడ రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని సందర్శించి చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 100 మీటర్ల పరిధిలో వాహనాలను నిలుపుదల చేయించాలన్నారు.కేవలం మూడు వాహనాలను మాత్రమే పోలింగ్ కేంద్రం పరిధిలోకి అనుమతించాలని పోలీసు అధికారులను ఆదేశించారు.నామినేషన్లకు గాను నామినేషన్ వేసే అభ్యర్థితో పాటు ఐదుగురిని మాత్రమే లోనికి అనుమతించాలని ఎన్నికల అధికారులందరూ ఐడి కార్డులు ధరించి ఉండాలన్నారు.ఎన్నికల కేంద్రం పరిధిలో భద్రత పట్టిష్టంగా చేపట్టాలని అనుమతి లేనిదే పోలింగ్ కేంద్రంలోకి అనుమతించరాదన్నారు.ఈ సందర్భంగా కార్యాలయంలో ఏర్పాటులను సందర్శించి పరిశీలించి పలు సలహాలు సూచనలు ఇచ్చారు.జిల్లా ఎన్నికల అధికారి వెంట డోర్నకల్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి నరసింహారావు సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సింగారం గ్రామంలో ఎమ్మెల్యే కూతురు ప్రచారం



**మహబూబాబాద్, నవంబర్ 04 (మనం న్యూస్):** మండలం సింగారం గ్రామంలో ఎమ్మెల్యే బాలత్ శంకర నాయక్ కూతురు తేజస్వి శనివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రతి ఓటర్ని కలిసి తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరియు మేనిఫెస్టో ను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తెల్ల శ్రీనివాస్, డీసీసీబీ చైర్మన్ రంజిత్,టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్ గ్రామ ఎంపీటీసీ తోట ఏకాంబరందర్శనం రాంబాబు, గ్రామ పార్టీ అధ్యక్షులు చిట్ల వెంకన్న సీనియర్ నాయకులు ములకల పల్లి మల్లేష్, మాడుగుల మధుసూదన్ రెడ్డి , గంగుల తేజమ్మ సర్పంచ్ ఎండి కరీం, చెట్ల యాకయ్య, నకరికంటి నరేందర్, తదితరులు పాల్గొన్నారు.